

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE


సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 187 | ఎడిటర్ : బరిగెల శివ | మంగళవారం 03, జూన్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# ప్రభుత్వ సేవల్లో కలెక్టర్ల పాత్ర




**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

ప్రజాసేవలో దూసుకుపోవాల్సిన అధికారులు (కలెక్టర్లు) కార్యాలయాలకు మాత్రమే పరిమితమవుతున్నారని డాక్టర్ బరిగెల శివ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ప్రతిష్టతలకు వన్నె తేవాల్సిన కలెక్టర్లు వ్యక్తిగత ప్రతిష్టల కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్లుగా విధుల నిర్వహణలో కొనసాగిస్తున్న తీరు ప్రజలను తీవ్ర నిరాశ పరుస్తుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయాల్సిన కలెక్టర్లు కింది స్థాయి అధికారులు,క్రింది స్థాయి ఉద్యోగులపై పని భారం పెంచి తప్పించుకునే విధంగా ప్రయత్నాలు కొనసాగిస్తున్నార న్నారు. కలెక్టర్ల పనితీరు పట్ల ప్రభుత్వం స్పందిస్తున్న తీరును జీర్ణించుకోలేని కొంతమంది కలెక్టర్లు ప్రభుత్వంపై తిరుగుబాటుతనాన్ని కొనసాగిస్తున్నారన్నారు. ఏకంగా సోషల్ మీడియాలో ప్రభుత్వం పైనే వ్యతిరేకంగా పోస్టులు పెట్టించే స్థాయికి ప్రభుత్వ అధికారుల తీరు మారుతుందంటే ప్రజాస్వామ్య విలువలు సామాన్య ప్రజలకు ఏ విధంగా అందించబడుతూ కొనసాగించబడాలన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల్లో అత్యంత ప్రతిష్టాత్మకమైన స్థానం కలెక్టర్లదేనని ప్రభుత్వాలు సమాజం గుర్తిస్తున్నప్పటికిని కలెక్టర్లు మాత్రం దానిని తోసిపొచ్చే విధంగా ఉంటున్నారన్నారు. ప్రజాసేవ కన్నా కిందిస్థాయి అధికారులు తీసుకొస్తున్న ఫైళ్ళపైనే ఎక్కువ దృష్టి సారిస్తూ ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన పనుల్లో నిమగ్నమైపోతున్నారన్నారు. సచివాలయంలో కొనసాగుతున్న కలెక్టర్ల తీరు మాత్రం ప్రభుత్వ సేవకు ప్రజల సహాయానికి మధ్యన కఠినాతి కఠినంగా కొనసాగుతుందన్నారు. గతంలో ఎలాంటి క్లిష్టమైన పనులనైనా సునాయాసంగా చేయగలిగిన కలెక్టర్లు అదే స్థాయిలో అవినీతి అక్రమాలను పెంచి పోషించారన్నారు. నేడు ప్రభుత్వ బాధ్యతల్లో కొనసాగుతున్న కలెక్టర్లు అదే అవినీతిని అదే అక్రమాలను పెంచి పోషిస్తూ ప్రజాసేవలో మాత్రం పూర్తి నిర్లక్ష్యం వహిస్తున్నారు. ప్రభుత్వ పరిపాలన దిశ నిర్దేశాన్ని మార్చే శక్తి సామర్థ్యం కలిగిన కలెక్టర్లు ప్రజాసేవను సునాయాసంగా తీసుకుంటూ ప్రజల పట్ల అసహనాన్ని వ్యక్తపరుస్తున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సామాన్యులకు పని చేయాల్సిన కలెక్టర్లు పేద ప్రజల పక్షాన నిలబడుతున్న ప్రభుత్వానికి వ్యతిరేకంగా సంపన్నుల పక్షాన చేరువవుతున్నారన్నారు. ప్రజా సంక్షేమల్లో ఎక్కువ

- మిగతా 2లో..



డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

కాస్తంతైన అభివృద్ధి కోసం కదలని కలెక్టర్లు
ప్రభుత్వానికి ముందు చూపు కలెక్టర్లది మొండి చూపు
గురుకులాల విద్య కార్యదర్శి దళిత విద్యపై దాడి చేస్తుంది
రెవెన్యూని గాలికి వదిలేసిన రాష్ట్ర రెవెన్యూ కమిషనర్
నాయకులకు నచ్చిన అధికారులకు పోస్టింగులు
కలెక్టర్ల పనితీరు పట్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి
ప్రభుత్వ భారాన్ని మోయాల్సిన అధికారులు పట్టింపు లేకుండా ఉంటున్నారు
అవినీతిని అరికట్టాల్సిన బాధ్యత కలెక్టర్లది కాదా !
భారత రాజ్యాంగంలో అత్యంత ప్రతిష్టాత్మకత కలిగిన స్థానం కలెక్టర్లదే
ప్రభుత్వ నిధుల దుర్వినియోగాన్ని చూస్తూ కూడా పట్టించుకోవడం లేదని విమర్శలు
డాక్టర్ బరిగెల శివ



## 2047 నాటికి 3 ట్రిలియన్ ఎకానమీ లక్ష్యం

తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి అడుగులు
పదేళ్లలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం
ఆర్థికంగా పూర్తిగా దెబ్బతిన్న వ్యవస్థలు
ఒక్కో వ్యవస్థను చక్కదిద్దుతూ వస్తున్నాం
రాష్ట్రాన్ని గాడిన పెట్టడం నల్లేరుపై నడక కాదని తెలుసు.
దశాబ్దాల పోరాటంతో తెలంగాణ సాధించుకున్నాం
కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేసే లక్ష్యం
హామీ ఇచ్చిన మేరకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం
60వేలకు పైగా ఉద్యోగ ఖాళీల భర్తీ
భూమాతతో ధరణి బాధలను దూరం చేశాం
సంక్షేమ పథకాల్లో సన్నబియ్యం పంపిణీ
వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా స్పోర్ట్స్ యూనివర్సిటీ
తెలంగాణ అవతరణ దినోత్సవంలో సిఎం రేవంత్ రెడ్డి

8



2

## వైమానిక రవాణా పరిశ్రమలో భారత్ కీలక పాత్ర

వేగంగా అభివృద్ధి చెందుతున్నవిమానయాన రంగం
గ్లోబల్ కంపెనీల పెట్టుబడులకు అద్భుతమైన అవకాశాలు
అంతర్జాతీయ వైమానిక రవాణా సంఘం సమావేశంలో మోడీ

## 2వేల నోట్లు ఉంటే మార్చుకోవచ్చు

2

- పోస్టాఫీసులు..ఆర్‌బిఐ శాఖల్లో మార్పు - ఆర్‌బిఐ కీలక ప్రకటన

## పర్యావరణం పరంగా కొల్లేరు కీలకం

కాంటూరు పరిధి వల్ల 3 లక్షల మందికి సమస్యలు
మానవీయ కోణంలో కొల్లేరు సమస్యల పరిష్కారం
ఉప్పటేరులో ఆక్రమణలు తొలగించాల్సి ఉంది
పర్యావరణంతోపాటు- ప్రజలకూ న్యాయం జరిగేలా కార్యాచరణ
కొల్లేరుపై సమీక్షలో సిఎం చంద్రబాబు నాయుడు



7

## ఉద్యమ వీరులకు కోటి పురస్కారం

పాశం యాదగగిరి తదితరులకు అందచేత

**హైదరాబాద్,జూన్2(జై భీమ్ న్యూస్):**

తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన తొమ్మిది మందికి రూ.కోటి నగదును సీఎం రేవంత్‌రెడ్డి అందజేశారు. ఉద్యమ సమయంలో ప్రజల గుండెల్లో నిలిచిన కవులు, కళాకారులు సాహితీవేత్తలకు నగదు పురస్కారం అందిస్తామని తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ సమయంలో సీఎం ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఎక్కా యాదగిరిరావు, అందెశ్రీ, సుద్దాల అశోక్‌తేజ, జయరాజు, పాశం యాదగిరికి నగదు పురస్కారాన్ని అందించారు. దివంగత గూడ అంజయ్య, గద్దర్, బండి యాదగిరి తరపున వారి కుటుంబసభ్యులు అందుకున్నారు. విదేశీ పర్యటనలో ఉన్న గోరటి వెంకన్న తరపున ఆయన కుమార్తె పురస్కారాన్ని స్వీకరించారు.

## రాష్ట్రంలో నియంత పాలన

ఆటవిక పాలనతో ప్రజల బెంబేలు
అక్రమ కేసులతో భయభ్రాంతులు సృష్టించే యత్నం
రెడ్ బుక్ రాజ్యాంగం అంటూ పోలీస్ వ్యవస్థ దుర్వినయోగం
నందిగం, కాకాణి, వల్లభనేనిల అరెస్టులు దారుణం
నందిగం సురేశ్‌ను జైలులో పరామర్శించిన సజ్జల

వివరాలు 3లో

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా

# ప్రభుత్వ సేవల్లో కలెక్టర్ల పాత్ర

మొదటి పేజీ తరువాయి

శాతం లబ్ధిదారులంతా నిరుపేదలు ఉంటుండగా నిరుపేదల సేవలను నిర్లక్ష్యం చేస్తున్న కలెక్టర్లు రాజకీయ నాయకుల ప్రోర్బలంతో ఎక్కువ శాతం పోస్టింగులలో కొనసాగుతున్నట్లు రాష్ట్ర ప్రజలు భావిస్తున్నారన్నారు. రాష్ట్ర గురుకులాల విద్య కార్యదర్శి ఐఏఎస్ అధికారిని అలుగు వర్షిణి దళిత విద్యపై దాడులు చేస్తూ గురుకులాల విద్యా వ్యవస్థను తీవ్రంగా అణిచివేస్తూ విద్యార్థుల పట్ల తన అక్కాసును వెల్లగక్కుతుండటమే కాకుండా నవోదయ లాంటి విద్యాసంస్థలకు ఒక పద్ధతిని కొనసాగిస్తూ దళిత బిడ్డలు చదువుకుంటున్న గురుకులాలపై కఠినమైన పద్ధతిని అవలంబిస్తున్నారన్నారు. 260 పైచిలుకు గురుకులల్లో కేర్టేకింగ్ ఉద్యోగ సిబ్బందిని తొలగించి చదువుకుంటున్న విద్యార్థులతోనే పనులను చేయించే విధంగా గురుకులాలను గురుకులాల విద్యను దిగజారుస్తూ పేద విద్యార్థులపై విషం గక్కుతున్నారన్నారు. గురుకుల విద్యపై తన పరిపాలన తీరును వ్యతిరేకిస్తూ విద్యార్థుల పట్ల ఐఏఎస్ అధికారిని గురుకులాల కార్యదర్శి అలుగు వర్షిణిపై జాతీయ ఎస్సీ కమిషన్ ఆశ్రయించగా గురుకులాల విద్య కార్యదర్శి పై తీవ్ర అసహనం వ్యక్తం చేసిన జాతీయ ఎస్సీ కమిషన్ తక్షణమే స్పందించి 15 రోజులలోగా సమాధానం ఇస్తూ నివేదికను సిద్ధపరచి హాజరుకావాలని హుకుమ్ జారీ చేశారన్నారు. రెవెన్యూ కార్యాలలోనైతే పరిస్థితి మరీ దారుణంగా మారిపోయిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలోని కలెక్టర్ కార్యాలయాలు వెలవెలబోతున్నాయన్నారు. జిల్లాల విస్తరణతో కలెక్టర్ల పరిధి తగ్గినప్పటికిని సకాలంలో జరగవలసిన పనులు పూర్తి నిర్లక్ష్యబద్ధంగా కొనసాగించబడుతూ ఆలస్యం చేస్తున్నరన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో ఏకంగా ఎమ్మెల్యే స్థాయి నాయకులు దళారీలను హెచ్చరించే స్థాయికి సమావేశాల్లో ఘాటుగా స్పందిస్తుంటే అధికారులు ఇంచుమించు ప్రేక్షక పాత్రకు పరిమితమయ్యే విధంగా ఉన్నారన్నారు. ప్రతి జిల్లాలో కలెక్టర్ కార్యాలయాల చుట్టూ దళారీల వ్యవస్థలదే హవా కొనసాగుతుందన్నారు. దానికి తోడు గతంలో అవినీతి అక్రమాలను ఎక్కువగా కొనసాగించి పెంచి పోషించిన అధికారులే సంవత్సరాల తరబడి కలెక్టర్ల కార్యాలయాలలో తిష్ట వేసుకొని కొనసాగుతూ ప్రభుత్వానికి వ్యతిరేక కార్యాక్రమాలను ప్రోత్సహిస్తున్నారన్నారు. విద్యా వ్యవస్థలో చెప్పలేనంత అణచివేత కొనసాగుతున్న తీరుపాట్ల విద్యా కార్యదర్శి తనకు తిరుగులేని ఆధిపత్యాన్ని కొనసాగిస్తూ క్యాబినెట్ స్థాయి కలిగిన వీసీలను చిన్నచూపు చూస్తున్నదని రాష్ట్రమంతా భావిస్తున్నారన్నారు. దానికి తోడు విద్యావ్యవస్థలో విద్యాసంస్థలకు, విశ్వవిద్యాలయాలకు అనుగుణమైన నియమాలను కక్షపూరితంగా కఠినతనమైన కోణంలో చూపిస్తూ ప్రభుత్వాన్ని తప్పుదారి పట్టిస్తుందని రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థలను ఇబ్బందులకు గురి చేస్తుందని విద్యాసంస్థల యాజమాన్యం తీవ్ర అసంతృప్తిలో ఉంటున్నట్లు అన్నిటికి మించి విద్యార్థుల ఫీజుల బకాయిలను పాతవి కొత్తవి అన్ని కలుపుకొని సకాలంలో చెల్లించుటలో పూర్తిగా విఫలమైనారని అలాంటి విధుల నిర్లక్ష్యం, ఆగ్రహం, కఠినతరం వలన పై అధికారులతో పాటు ప్రభుత్వంపై పూర్తి వ్యతిరేక ప్రభావం విద్యాసంస్థల్లో నెలకొల్పబడుతుందన్నారు. విద్యాసంస్థల్లో పరిష్కారం కావలసిన ప్రతి సమస్యను లోతైన కోణంలో పరీక్షిస్తున్నామంటూ ప్రభుత్వ విద్య కార్యదర్శులు నెలల తరబడి సంవత్సరాల తరబడి సమస్యల పరిష్కార మార్గం చూపుతామంటూ బాధితులను సచివాలయం కార్యాలయం చుట్టూ తిట్టుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా సీనియర్ల కన్నా జూనియర్ హవా కొనసాగుతుండగా ప్రభుత్వానికి సహకరిస్తున్నామంటూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న కలెక్టర్లు ఎక్కువ శాతం కలరన్నారు ఆరోగ్య శాఖ సేవలు అంతంత మాత్రమే కొనసాగడానికి పూర్తిస్థాయి నిర్లక్ష్యం జరుగుతుందని అందులోనూ ప్రధాన పాత్రధారులు ఐఏఎస్ అధికారులేనన్నారు. ఏ శాఖలో చూసిన కలెక్టర్లు నేరుగా ప్రభుత్వం అండ ఉందంటూ సామాన్య ప్రజలని సామాన్య ప్రజలకు చేయాల్సిన సేవలను పక్కన పెడుతూ కలెక్టర్ల సేవలన్నీ కార్యాలయాలకు పరిమితమైపోయే విధంగా కొనసాగిస్తున్నార న్నారు. కొంతమంది కలెక్టర్లు అయితే ఏకంగా ప్రతిపక్ష హోదాను కొనసాగిస్తున్నట్లుగా విధులు నిర్వహిస్తున్న తీరు పట్ల ప్రజలు తీవ్రంగా మండిపడుతూ ఉన్నారన్నారు. అధికారుల నిర్లక్ష్యం వైఖరిపై ప్రభుత్వ పెద్దలు స్పందిస్తున్న తీరును సహించలేని కొంతమంది కలెక్టర్లు ప్రభుత్వంపై తిరుగుబాటుతనాన్ని ప్రదర్శిస్తూ ప్రజాసేవను విడమరుస్తున్నారన్నారు. కలెక్టర్ల బాధ్యతను గుర్తు చేసిన ప్రభుత్వంపై కక్ష పెంచుకుంటున్న కలెక్టర్ల పట్ల ప్రభుత్వం పలు జాగ్రత్తలు వహించాలన్నారు. సామాన్యుల జీవితాలు అంటే ఏసీలకు అలవాటు పడిన కలెక్టర్లకు అంత చులకనగా అనిపిస్తుండడం తీవ్ర విమర్శలకు దారితీస్తుందన్నారు ప్రభుత్వ పరిపాలనను 60 శాతం మోయాల్సిన బాధ్యత కలెక్టర్లదే అయినప్పుడు ప్రభుత్వంలో కొనసాగుతున్న నాయకులే కష్టపడి పని చేసుకుంటున్నాక అధికారిక హోదాలో కొనసాగుతున్న కలెక్టర్లు ఎంత శాతం ప్రజలకు పనిచేస్తున్నారో కలెక్టర్లు విధులు నిర్వహిస్తున్న డిఎస్ఆర్, టూర్ డైరీ రికార్డుల ఆధారంగా ప్రజలకు, ప్రభుత్వానికి సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల బాగోగులను పట్టించుకోవాల్సిన అధికారులు నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని దానివల్ల ప్రజల్లో అధికారులు చులకనయ్యే ఆస్కారం ఉందన్నారు. ఒకవైపు ప్రభుత్వ సంక్షేమ నిధుల్లో గందరగోళం కొనసాగుతుందని ప్రతిపక్షాలు క్షేత్రస్థాయి విమర్శలు కొనసాగిస్తున్న సందర్భాల్లో బాధ్యతయుతమైన హోదాలో కొనసాగుతున్న కలెక్టర్లు దానిని తీవ్రంగా ఖండిస్తూ జవాబుదారీతనాన్ని ప్రదర్శిస్తూ ప్రతిపక్షాలకు అనుమానిత వ్యక్తులకు సమాధానం చెప్పాల్సింది పోయి ప్రభుత్వాలపై రుద్దేస్తున్నార న్నారు. క్షేత్రస్థాయి పాలనకు శ్రీకారం చుట్టలేకపోతున్న అధికారులను ప్రభుత్వం తక్షణమే మార్చాలన్నారు. ప్రజాసేవ ప్రభుత్వ ప్రతిష్ట కన్నా వ్యక్తిగత అభివృద్ధిపైనే ఎక్కువగా ఆసక్తి చూపిస్తున్న కలెక్టర్ల పట్ల ప్రభుత్వం ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రభుత్వ ప్రతిష్టకు సంబంధించిన లోతైన అధ్యయనంతో కూడిన అంశాలను ప్రభుత్వ అధికారులే ప్రతిపక్షాలకు సమాచారం చేరవేస్తున్నారని ప్రజలు భావిస్తున్నారన్నారు. గతంలో అవినీతి అక్రమాల్లో కూరుకుపోయిన కలెక్టర్లు, ఉన్నతాధికారులు నేడు కాంగ్రెస్ పాలనలో కొనసాగుతున్న సందర్భాల్లో పలు కేసులలో విచారణ ముద్దాయిలుగా కొనసాగుతూ ప్రభుత్వానికి వ్యతిరేకమైన పనులు తలపెడుతున్నారన్నారు. కోకాపేట భూముల వ్యవహారం మొదలుకొని ప్రతి జిల్లాలో ప్రభుత్వ కార్యాలయాల్లో కొనసాగుతున్న టెండర్లను ఆధారంగా చూపెట్టుకుంటూ కలెక్టర్ల కార్యాలయాల్లో ఎక్కువ శాతం ఆర్థిక లావాదేవీల వ్యాపారాలు కొనసాగుతున్నాయని విమర్శించారు. ప్రభుత్వం అన్ని విధాల మెరుగైన సేవలను ప్రజల్లోనికి తీసుకురావాలని తీవ్రమైన ప్రయత్నం చేస్తున్న ప్రతిసారి అధికారులే అడ్డుపడుతున్నారన్నారు ఆ విధంగా చెప్పాల్సి వస్తే భూభారతి చట్టాన్ని ప్రజల్లోనికి తీసుకెళ్లండి రాష్ట్ర రెవెన్యూ మంత్రి పలుమార్లు అధికారులకు హెచ్చరించినప్పటికిని కొంతకాలం దానిపై పూర్తిగా నిర్లక్ష్యం వహించారన్న సంగతిని రాష్ట్ర ప్రజలు గమనించారన్నారు. గతంలో ధరణిని కొనసాగించిన రాష్ట్ర రెవెన్యూ శాఖ కమిషనర్ సీనియర్ ఐఏఎస్ అధికారి నవీన్ మిట్టల్ నేటికీ అదే శాఖలో కొనసాగిస్తూ తన అధికార అధిపత్య పెత్తనం సంపూర్తిగా కొనసాగిస్తున్నారన్నారు. ప్రభుత్వానికి సంబంధించిన ముఖ్య నాయకుల ఆస్తుల పరిరక్షణ కోసమే రెవెన్యూ శాఖలో తనను కొనసాగిస్తున్నట్లు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయన్నారు. ఉన్నతమైన భావాలు కలిగిన అధికారులు సీనియర్ కలెక్టర్లు, అనుభవం కలిగిన కలెక్టర్లంతా, నామమాత్రపు అధికారాలలో అధికార హోదాలో అధికార కార్యాలయాలలో కొనసాగుతుండగా అనుభవం లేని నూతన ఈ మధ్యకాలంలో నియమించబడిన కలెక్టర్లు జిల్లా యంత్రాంగాలను ఏలుతూ శాసిస్తూ అభివృద్ధి పేరునా అసాధారణమైన ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రతిష్ట ఏమైపోయినా పర్వాలేదు గాని అధికారులు మాత్రం అనుకున్న స్థాయిలో అభివృద్ధి చెందుతూ కావాలనుకున్న పోస్టింగ్లలో సునాయాసంగా చేరిపోయి అత్యంత సునాయసంగా ఆస్తుల సంపన్నులు అవుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున అధికారిక హోదాను అడ్డం పెట్టుకొని కొంతమంది కలెక్టర్లైతే అత్యంత సంపన్నులుగా మారిపోతూ చివరకు, సిఐడి, ఐటీ, ఈడి, విజిలెన్స్, సీబిసిఐడి, పోలీస్ ఉన్నతాధికారులచే కొనసాగించబడుతున్న కేసులలో విచారణలకు హాజరు కావలసిన అధికారులుగా ఉంటుండడం కలెక్టర్ల వృత్తికి తీరని మచ్చగా తయారవ్వడమే కాకుండా ప్రజలను రక్షించాల్సిన అధికారులు తప్పుడు మార్గాలను ఎంచుకుంటూ అవినీతి అక్రమాలకు లోబడుతూ విధి నిర్వహణలో దుర్వినియోగాలను ప్రోత్సహిస్తూ కిందిస్థాయి ఉద్యోగుల ప్రలోభాలకు ఆకర్షితులై అత్యంత సంపన్నమైన తాయిలాలను స్వీకరిస్తూ అనుకున్న మార్గాలను ఎంచుకున్న లక్ష్యాలను చేరువైపోతున్నారన్నారు. నిజాయితీగా పని చేస్తున్న కలెక్టర్లను ప్రజలు దేవుళ్ళలా కొలుస్తున్నారన్నారు. ప్రజలచే ప్రశంసలు పొందుతారో ప్రభుత్వం చే అభినందించబడతారో లేదంటే కేసులపాలై విచారణలను ఎదుర్కొంటారో అధికారిక హోదాలో కొనసాగుతున్న కలెక్టర్లు తేల్చుకోవాలన్నారు. సామాన్య ప్రజలను చీదరించుకోకుండా తగిన న్యాయం చేయండి అంటూ కలెక్టర్ల తీరుపట్ల ప్రభుత్వాన్ని కోరారు.

# వైమానిక రవాణా పరిశ్రమలో భారత్ కీలక పాత్ర

**వేగంగా అభివృద్ధి చెందుతున్నవిమానయాన రంగం**
**గ్లోబల్ కంపెనీల పెట్టుబడులకు అద్భుతమైన అవకాశాలు**
**అంతర్జాతీయ వైమానిక రవాణా సంఘం సమావేశంలో మోడీ**

**న్యూఢిల్లీ,జూన్2(జై భీమ్ న్యూస్):**

అంతర్జాతీయ వైమానిక రవాణా పరిశ్రమలో భారత్ కీలక పాత్ర పోషిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత విమానయాన రంగంలో ప్రముఖ గ్లోబల్ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని తెలిపారు. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరగుతున్న అంతర్జాతీయ వైమానిక రవాణా సంఘం 81వ వార్షిక సాధారణ సమావేశంలో ప్రధానమంత్రి సోమవారంనాడు పాల్గొన్నారు. విమానయాన రంగం, టాలెంట్ ఫర్ టెక్నాలజీ అండ్ ఇన్నొవేటర్స్, ఓపెన్ అండ్ సపోర్టివ్ పాలసీకి ఇండియా మార్కెట్లో అవకాశాలు ఉన్నాయని చెప్పారు. విమానయాన రంగంతో పాటు- అంతర్జాతీయ సహకారం, వాతావరణ కట్టుబాట్లు-, సమానమైన వృద్ధి ఎజెండాను ముందుకు తీసుకువెళ్లే వేదికగా ఈ సదస్సు మందుకు సాగాలని ప్రధాని మోదీ ఆకాంక్షించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత విమానయాన రంగంలో ప్రముఖ గ్లోబల్ కంపెనీలు పెట్టు-బడులు పెట్టేందుకు అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. 42 ఏళ్ల తర్వాత దేశంలో జరుగుతున్న గ్లోబల్ ఎయిర్లైన్స్ గ్రూప్ ఐఏటీఏ వార్షిక సాధారణ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. 2030 నాటికి నిర్వహణ, మరమ్మతు, ఓవర్హాల్ సెగ్మెంట్ పరిమాణాన్ని 4 బిలియన్ డాలర్లకు పెంచడమే లక్ష్యంగా పెట్టు-కున్నట్లు- తెలిపారు. ప్రపంచ వాయు రవాణా పరిశ్రమలో భారత విమానయాన రంగం కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. ఈ రంగంలో భారీ పెట్టు-బడులకు భారత్ సిద్ధంగా ఉందన్నారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద దేశీయ పౌర విమానయాన మార్కెట్ భారత్దే. భారత్ను ప్రపంచం కేవలం విమానయాన మార్కెట్గా మాత్రమే కాకుండా వాల్యూ చైన్ లీడర్గా చూడాలని కోరుకుంటున్నాం. మా దిశ సరైంది. మా వేగం సరైంది.. అందువల్ల మేం శరవేగంగా ముందుకు దూసుకెళ్లడాన్ని కొనసాగిస్తాంఅన్నారు. ప్రపంచ స్థాయ విమానాశ్రయాల్లో భారత్ పెట్టుబడులు పెడుతోందన్న ప్రధాని.. విమానాశ్రయాల సంఖ్య 74 నుంచి 162కి పెరిగిందన్నారు. ఉడాన్ పథకం విజయవంతం కావడం భారత పౌర విమానయాన రంగంలో ఒక సువర్ణాధ్యాయమని చెప్పారు. కార్యక్రమంలో మంత్రి రామ్మోహన్ నాయుడుకూడా పాల్గొన్నారు.

# 2వేల నోట్లు ఉంటే మార్చుకోవచ్చు

**పోస్టాఫీసులు..ఆర్బిఐ శాఖల్లో మార్పు**
**ఆర్బిఐ కీలక ప్రకటన**

**ముంబై,జూన్2(జై భీమ్ న్యూస్):**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ. 2000 నోట్ల గురించి కీలక ప్రకటన చేసింది. వీటిని మే 19, 2023న ఉపసంహరించాలని నిర్ణయించినప్పటికీ, రెండేళ్ల తర్వాత కూడా ప్రస్తుతం రూ. 6,181 కోట్ల విలువైన నోట్లు ఇంకా ప్రజల వద్ద ఉన్నాయని ఆర్బీఐ డేటా సోమవారం తెలిపింది. ఈ నోట్లు- ఇప్పటికీ చెల్లుబాటు- అవుతాయని, అంటే వాటిని లావాదేవీల కోసం ఉపయోగించవచ్చని స్పష్టం చేసింది. 2023లో వీటి రద్దు నిర్ణయం ప్రకటించినప్పుడు మొత్తం రూ. 3.56 లక్షల కోట్ల విలువైన రూ. 2000 నోట్లు- చలామణిలో ఉన్నాయి. ఆ తర్వాత 2025 మే 31 నాటికి ఈ మొత్తం గణనీయంగా తగ్గి కేవలం రూ. 6,181 కోట్లకు చేరింది. అంటే, 98.26 శాతం నోట్లు మాత్రమే ఇప్పటికీ బ్యాంకింగ్ వ్యవస్థకు తిరిగి చేరాయి. మిగిలిన ఆరు వేల కోట్లు ఇంకా ప్రజల వద్దనే ఉన్నాయి. మిగిలిన రూ. 2000 నోట్లను సాధారణ బ్యాంక్ బ్రాంచ్లలో డిపాజిట్ చేయడం లేదా మార్చుకోవడం 2023 అక్టోబర్ 7తో ముగిసింది. దేశంలో గడచిన కొన్ని సంవత్సరాలుగా చలామణిలో ఉన్న రూ.2 వేల నోట్లు- దశలవారీగా మార్కెట్ నుంచి తొలగించబడు తున్నాయి. ఇప్పటికే ఎక్కువ శాతం నోట్లను ప్రజలు బ్యాంకుల ద్వారా తిరిగి ఇచ్చారు. అయితే తాజాగా ఈ పక్రియకు సంబంధించి భారతీయ రిజర్వ్ బ్యాంక్ కీలక ప్రకటన చేసింది. ఆర్బీఐ తెలిపిన వివరాల ప్రకారం, ఇప్పటి వరకు తిరిగి వచ్చిన రూ.2 వేల నోట్ల పరిమాణం 98.26 శాతానికి చేరింది. ఈ నోట్లను మార్చుకోవ డానికి ప్రజలు ఎంపిక చేసిన పోస్టాఫీసులు లేదా ఆర్బీఐ ప్రాంతీయ కార్యాలయాలను సంప్రదించవచ్చని ఆర్బీఐ వెల్లడించింది. ఇంకా తమ వద్ద ఈ నోట్లు ఉన్నవారు వీలైనంత త్వరగా వాటిని సరైన మార్గంలో మార్చుకోవాలని సూచించింది. నగదు పరిమితిని నియంత్రించేందుకు, నల్లధనం నిలుపుదల, క్లీన్స్ నోట్ల పాలసీ అమలు వంటి కారణాలతో 2023లో రూ.2 వేల నోట్లు- మార్కెట్ నుంచి ఉపసంహరించుకునేందుకు నిర్ణయం తీసుకుంది. అప్పటి నుంచి ఇవి చెలామణిలో ఉండకుండానే క్రమంగా బ్యాంకులు తిరిగి స్వీకరిస్తున్నాయి. ఆర్బీఐ ఈ పక్రియపై స్పష్టతనిచ్చిన సందర్భంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇంకా తమ వద్ద ఉన్న రూ.2 వేల నోట్లను ఆలస్యం చేయకుండా మార్చుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# అభివృద్ధిలో కెసిఆర్.. అబద్ధాలో రేవంత్ అగ్రగామి

**మహిళలకు 21 వేలకోట్ల వడ్డీలేని రుణాలు ఎక్కడ ఇచ్చారు**
**రుజువు చేస్తే..ఎమ్మెల్యే పదవికి రాజనీమా చేస్తా**
**ఒంటరిగానే బిఆర్ఎస్ అధికారంలోకి వస్తుంది**
**తెలంగణ భవన్ అవతరణోత్సవాల్లో హరీష్ రావు సవాల్**

**హైదరాబాద్,జూన్2(జై భీమ్ న్యూస్):**

అభివృద్ధిలో కేసీఆర్.. అబద్ధాల్లో సీఎం రేవంత్రెడ్డి అగ్రగామి అని మాజీ మంత్రి, భారాసఎమ్మెల్యే హరీశ్రావు విమర్శించారు. మహిళలకు రూ.21కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చినట్లు- సీఎం చెప్పారని.. దాన్ని నిరూపిస్తే తన పదవికి రాజీనామా చేస్తానన్నారు. తెలంగాణ భవన్లో నిర్వహించిన రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో హరీశ్రావు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్రావు సవాలు విసిరారు. రూ.21 వేల కోట్ల వడ్డీలేని రుణాలను మహిళలకు ఇచ్చినట్లు ఆధారం చూపిస్తే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ఛాలెంజ్ చేశారు. అలాగే బీఆర్ఎస్ ఏ పార్టీతో పొత్తు పెట్టుకోబోదని.. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒంటరిగానే పోటీచేస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎన్నికలు జరిగితే వంద సీట్లతో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకల్లో భాగంగా శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు మధుసూదన చారి, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో కలిసి హరీశ్రావు తెలంగాణ భవన్లో జాతీయ జెండాతో పాటు- బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. అమరవీరులకు, ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి గారికి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ భవన్లో హరీశ్రావు మీడియాతో మాట్లాడుతూ.. సుప్రీంకోర్టుకు వెళ్లి బనకచర్ల ప్రాజెక్ట్ ను అడ్డుకుంటామని స్పష్టం చేశారు. బీజేపీ ఎంపీలకు చిత్తశుద్ధి ఉంటే వెంటనే గోదావరి నదిపై బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలను వేధిస్తే రెడ్ బుక్లో పేర్లు రాసుకుంటామని హరీశ్రావు తెలిపారు. రాబోయేది తమ ప్రభుత్వమేనని.. జాగ్రత్తగా ఉండాలని పోలీసులు, ఇతర ఉన్నతాధికారులను హెచ్చరించారు. రాష్ట్రంలో 12 వేల కోట్ల ప్రాజెక్టులను కేవలం నలుగురు బడా కాంట్రాక్టర్లకే కట్టబెట్టారని విమర్శించారు. రేవంత్ రెడ్డికి సన్నిహితంగా ఉండే ఒక ఎంపీ, ఒక కార్పొరేషన్ చైర్మన్ మిస్ వరల్డ్ ఇంగ్లండ్ కంటెస్టెంట్ మిల్లీ మ్యాగీతో అసభ్యకరంగా ప్రవర్తించారనే వార్తలు వస్తున్నాయని తెలిపారు. దీనిపై వెంటనే సీసీ టీవీ ఫుటేజీ రిలీజ్ చేసి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టినందుకు పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్లో సమీక్షలు నిర్వహిస్తున్నావా అని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. రేవంత్రెడ్డి ఒక్క ప్రాజెక్టు కట్టారా? ఒక్క చెరువు తవ్వారా అని ప్రశ్నించారు. రైతుబంధు, రైతుబీమా ఎగ్గొట్టారు.. రుణమాఫీ కొంతే చేశారని విమర్శించారు. భాజపాలో భారాస కలుస్తుందని కొందరు మాట్లాడుతున్నారు. భారాస ఎవరితోనూ పొత్తు పెట్టుకోదు.. ఒంటరిగానే అధికారంలోకి వస్తుంది. కేసీఆర్ మొన్ననే కుండబద్దలు కొట్టి చెప్పారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా భారాసకు 100 సీట్లు ఖాయం. గోదావరి-బనకచర్లపై భాజపా నేతలు ఎందుకు మాట్లాడట్లేదు? అవసరమైతే సుప్రీంకోర్టుకు వెళ్లి గోదావరి-బనకచర్లను అడ్డుకుంటాం. అతి చేస్తున్న అధికారుల పేర్లు రెడ్బుక్లో రాసుకుని గుణపాఠం చెప్తాం. అందాల పోటీలు నిర్వహించడం చేతగాక రాష్ట్రం పరువు తీశారు. మిస్ ఇంగ్లండ్ చేసిన ఆరోపణలపై సీసీ ఫుటేజీ బయటపెట్టాలని హరీశ్రావు అన్నారు.

# యోగా మన ఘన వారసత్వ సంపద

**యోగాంద్రలో రోజుకో కార్యక్రమం**
**ప్రతి ఒక్కరినీ భాగస్వాములనే చేసే లక్ష్యం**
**ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**విజయవాడ,జూన్2(జై భీమ్ న్యూస్):**

యోగా మన ఘన వారసత్వ సంపద అని.. శారీరక ఆరోగ్యంతో పాటు- మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించే యోగాను ప్రతిఒక్కరూ తమ రోజువారీ టైమ్టేబుల్లో మొదటి అంశంగా చేసుకోవాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. యోగాంధ్ర మాసోత్సవాల సందర్భంగా రోజూ ప్రత్యేక యోగాభ్యసన కార్యక్రమం చేపట్టి చైతన్యం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, నర్సింగ్ సిబ్బంది, విద్యార్థులు, యోగా ఔత్సాహికులతో కలిసి యోగాసనాలను అభ్యసిస్తున్నారని తెలిపారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ఏటా ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్నామని, ఇది దేశానికే గర్వకారణమన్నారు. రాష్ట్రం నలుమూలలకూ యోగా విశిష్టతను చేరువచేసేందుకు ముఖ్యమంత్రి మార్గనిర్దేశనంతో రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర మాసోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇంతమంచి కార్యక్రమంలో రోజూభాగస్వామ్యం కావడం ఆనందం కలిగిస్తోందన్నారు. మన ఆరోగ్య సంరక్షణకు రోజూ ఉదయం సూర్య నమస్కారాలు ఎలాగైతే చేస్తామో యోగాలో అది ఒక భాగమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా జిల్లాలో ప్రతి గ్రామం, ప్రతి వార్డులోనూ యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఇదే విధంగా జిల్లాలోని పర్యాటక ప్రాంతాల్లోనూ యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మొదటిగా గాంధీ హిల్పై నిర్వహించామని, ఇదేవిధంగా ఆదివారం పవిత్ర సంగమం వద్ద నిర్వహించిన కార్యక్రమం విజయవంతమైందని తెలిపారు. మనం చేసే ప్రతి పనిద్వారా మంచి ఫలితాలు రావడానికి, ఆరోగ్యకర జీవితాన్ని సొంతం చేసుకునేందుకు యోగా ఉపయోగపడుతుందని అన్నారు. జూన్ 21 నాటికి మన జిల్లాలో కొత్తగా పది లక్షల మందికి యోగాను నేర్పించాలనే లక్ష్యంతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఆయుష్ డిపార్టుమెంట్ 45 నిమిషాల కామన్యోగా ప్రోటోకాల్ ఆధారంగా యోగాను ప్రతి వర్గానికీ చేరువచేసేందుకు కృషిచేస్తున్నామని.. ఇందుకు ప్రతిరోజు ఒక థీమ్ పెట్టుకొని యోగా అవగాహన, అభ్యసన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు- తెలిపారు. ప్రతిఒక్కరూ యోగాను ప్రాక్టీస్ చేసి, మరో పదిమందితో ప్రాక్టీస్ చేయించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

# రాష్ట్రంలో పచ్చదనంపై ప్రత్యేక దృష్టి

**5న కోటి మొక్కలు నాటే కార్యక్రమం**

**అమరావతి,జూన్2(జై భీమ్ న్యూస్):**

రాష్ట్రంలో పచ్చదనాన్ని మరింత పెంచేందుకు ప్రభుత్వం నడుం బిగించింది. ఈ మేరకు సచివాలయంలో సీఎం చంద్రబాబు ఈ అంశంపై సమీక్షించారు. ఈ నెల 5న కోటి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని సీఎం ఆదేశించారు. ఇందులో కలెక్టర్లు, మంత్రులు, ప్రజాప్రతినిధులందరూ భాగస్వాములవ్వాలని కావాలని, విద్యాసంస్థలు, వైద్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, బస్ స్టేషన్లు, రహదారులకు ఇరువైపులా ట్రీ- గార్డులతో ప్లాంటేషన్ చేయాలని అన్నారు. రాష్ట్రంలో ఇది గతేడాది 29 శాతం వరకు గ్రీన్ కవర్ ఉందని, ఈ ఏడాదికి 30.5 శాతానికి పెరిగిందని సీఎం అన్నారు. ఉద్యానవనాల సాగు, అటవీ ప్రాంతంతో సహా రాష్ట్రంలో పచ్చదనం 2033 నాటికి 37 శాతానికి, 2047కి 50 శాతానికి చేరుకునేలా కార్యాచరణ ఉండాలన్నారు. ప్రతి ఏడాది కనీసం 1.5 శాతం మేర గ్రీన్ కవర్ పెరగాలన్నారు.

# సంపాదకీయం

## విద్యారంగ పటిష్టత.. నీటిమీద రాతలు !

ప్రభుత్వాల బాధ్యతా రాహిత్యం కారణంగా విద్యారంగం కుదేలవుతోంది. దేశవ్యాప్తంగా ఇదే దుస్థితి నెలకొంది. విద్యలో తెలుగు రాష్ట్రాలు వెనకబడి పోవడానికి సరైన దృక్పథం, చిత్తశుద్ధి లేకపోవడంగా చూడాలి. ప్రభుత్వ విద్యారంగం పటిష్టత పేరుతో ఏళ్లుగా కబుర్లు చెప్పి కాలయాపన చేస్తున్నారు. అలాగే ఉపాధ్యాయుల కొరత, పదోన్నతులు వంటి సమస్యలు తీర్చాల్సిందే. ఈ దశలో విద్యారంగం పటిష్టత కోసం గతంలో చేసిన హామీలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. కెజి టూ పిజి అన్న ప్రతిపాదన కోల్డ్ స్టోరేజీకి వెళ్లింది. స్కూళ్లకు సరైన వసతులు ఉండవు. టీచర్ల సంగతి సరేసరి. ఉపాధ్యాయులు లేక నేటికీ తెరవని పాఠశాలలు కోకొల్లలు. గిరిజన ప్రాంతంలో ఉపాధ్యాయులు లేక అనేక స్కూళ్లు మూతపడి వున్నాయి. ఏటా కనిపిస్తున్న దృశ్యాలే ఇవి. ఇకపోతే జూన్ మాసం వచ్చిందంటే తల్లిదండ్రులు గుండెల్లో దడ పట్టుకుంటుంది. పిల్లకు స్కూళ్లు తెరిచేనాటికి ఫీజులు, పుస్తకాలు, షూస్ ఇలా రకరకాల ఖర్చులు తడిసిమోపెడు అవుతుంటాయి. ప్రభుత్వ స్కూళ్లలో భరోసా లేకపోవడంతో చాలామంది తల్లిదండ్రులు అప్పుల చేసి పిల్లలను ప్రైవేట్ స్కూళ్లల్లో చేర్పిస్తున్నారు. అందుకే ఏటా పేద, సామాన్య, మధ్య తరగతి కుటుంబ సభ్యులకు జూన్ నెల భయం పట్టుకుంటుంది. భరించలేని ఫీజుల భారాలు, పుస్తకాలు, యూనిఫాం ఖర్చులన్నీ ఒకే సారి వస్తాయి. నోట్ల కట్టలను కట్టగట్టి పిల్లలను పాఠశాలలకు పంపాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. వేసవి సెలవులు ముగింపు దశకు వచ్చేశాయి. మరో వారం రోజుల్లో పాఠశాలలు పున:ప్రారంభం అవుతాయి. ఇప్పటికే ప్రయివేటు పాఠశాలలు తెరుస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్లను చేసేస్తున్నారు. పుస్తకాలు వచ్చాయని, వెంటనే తీసుకోవాలంటూ తల్లిదండ్రులకు ఫోన్లుమీద ఫోన్లు చేస్తున్నారు. ముందస్తు ఫీజులు, పుస్తకాలు కొనుగోలు చేయాలంటూ ఒత్తిడి తెస్తున్నారు. కొత్త ఏడాది పిల్లల్ని పాఠశాలలకు పంపాలంటే ఇద్దరు విద్యార్థులు ఉన్న కుటుంబంలో ప్రయివేటు పాఠశాల అయితే రూ.50వేలు, కార్పొరేట్ పాఠశాల అయతే రూ.లక్షకు పైగా ఖర్చు చేయాల్సి ఉంది. ఫీజుల మోతతో తల్లిదండ్రులపై మోయలేని భారం పడుతోంది. హైదరాబాద్ లాంటి నగరంలో పిల్లవాడికి కనీసం 2 నుంచి 3 లక్షల వరకు ఖర్చు అవుతోంది. యూనిఫామ్, పుస్తకాలు, తదితరాలు మళ్లీ అదనమని గుర్తించాలి. గిరిజన గ్రామాలకు నేటికీ రవాణా సౌకర్యం లేదు. వారికి కరెంట్ అంటే ఏమిటో తెలియదు. విద్య,వైద్యం వారి దరికి చేరడం లేదు. కొన్నిచోట్ల ఉన్నత పాఠశాలలో ఇంగ్లీషు, లెక్కలు, భౌతిక శాస్త్రం, సామాన్య శాస్త్రాలకు స్జబెక్టు టీచర్లు లేరు. రాష్ట్రం లోని కొన్ని వేల స్కూళ్లు 5 తరగతులకు కలిపి ఒకే ఒక్క ఉపాధ్యాయుడితో నడుస్తున్నాయి. ఇకపోతే ఎపిలో ఇంగ్లీషు మాధ్యమంతో ముందుకు పోదామని గత ప్రభుత్వం ప్రయత్నించి విఫలమయ్యింది. తెలుగు మీడియం ఎందుకు వద్దని అడిగితే పేదలకు ఇంగ్లీషు వద్దా అన్న చర్చ సాగింది. అదీలేదు...ఇదీ లేదన్నట్లుగా రెంటికి చెడ్డ రేవడిలా విద్యారంగం తయారయ్యింది. ముఖ్యంగా ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీపై నియంత్రణ లేకుండా పోయింది. ప్రభుత్వ స్కూళ్లు బలపడితే ప్రైవేట్ దోపిడీ తగ్గుతుందన్న కనీస జ్ఞానం లేకుండా పాలకులు ఉన్నారు. నాయకుల పిల్లలు ఇంగ్లీషులో చదువుకుంటుంటే పేదల పిల్లలు చదువు కోకూడదా? అన్న మౌళిక ప్రశ్నలు వచ్చాయి. డబ్బున్న వాళ్ళు లక్షల రూపాయలు పోసి ఇంగ్లీషులో చదువుకోగా, పేదలకు ప్రభుత్వం ఉచితంగా ఇంగ్లీషు చదువు చెప్పడం తప్పా? అన్న వారు ఏ పనీ చేయకుండానే పోయారు. నిజానికి ఇంగ్లీషు మాధ్యమం పెట్టడాన్ని ఎవరూ వ్యతిరేకించడం లేదు. తెలుగు మాధ్యమాన్ని రద్దు చేయొద్దనే అడుగుతున్నారు. అయితే ఇంగ్లీష్ మీడియం ప్రకటించడానికి ముందు ఆ మేరకు స్కూళ్లను, తయారు చేసి టీచర్లను నియమించాల్సి ఉంది. ప్రకటనలు బాగున్నా ఆచరణలో పక్కా ప్రణాళిక ఉండాలి. మాధ్యమం గొడవ పక్కన పెట్టి పిల్లలందరికి విద్యను చేరువ చేసే కార్యక్రమం జరగాలి. ఏ ఒక్క పిల్లవాడు బడిబయట ఉండకుండా చూడాలి. అప్పుడు తెలుగా, ఇంగ్లీషా అన్న తర్కం చేయవచ్చు. మాతృభాష ద్వారానే జాతి సంస్కృతి, సాంప్రదాయాలు నిలబడతాయని అందరి అభిప్రాయం. నిపుణులు మాతృభాషా బోధనే మేలంటున్నారు. ఇంగ్లీష్ నేర్పడం వేరు. బోధన వేరని అభిప్రాయంగా ఉంది. రాష్ట్ర ప్రజల అభివృద్ధికి, వికాసానికి సంబంధించిన ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకునే ముందు సంబంధిత పరిశోధనలు పరిగణలోకి తీసుకోవాలి. భాషా శాస్త్రవేత్తలు, సంఘాలు, రాజకీయ పార్టీలతో సంప్రదించాలి, చర్చించాలి. అతి చిన్న దేశాలు మొదలు అతి పెద్ద జనాభాగల చైనా వరకు అన్ని దేశాలూ వారి మాతృభాష లోనే ప్రాథమిక విద్య బోధిస్తున్నాయి. కొన్ని దేశాలు పి.జి వరకు మాతృభాషనే వాడుకుంటున్నాయి. జపాన్, జర్మనీ, ఫ్రాన్స్‌తో సహా అత్యంత అభివృద్ధి చెందిన దేశాలు మాతృభాష మాధ్యమంలోనే నడుస్తున్నాయి. చిన్న దేశమైన క్యూబా మాతృభాష లోనే వైద్యంలో అద్భుతాలు సాధించింది. మన దేశంలో అన్ని రాష్ట్రాలు వారి భాషా మాధ్యమంలో విద్యను కొనసాగిస్తు న్నాయి. విద్యలో దేశంలోనే కేరళ ముందున్నది. అది కూడా మాతృభాష లోనే ప్రాథమిక విద్యను అందిస్తున్నది. కేరళ ప్రజలే ఎక్కువగా విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. ఇంగ్లీషు నేర్చు కోవడంలో తప్పులేదు. మాతృభాషలో బోధన చేస్తూనే ఇంగ్లీష్,హిందీభాషలు నేర్పితే సరిపోతుంది. తెలుగే అర్థం కాక వారి తెగల భాషలో వాలంటీర్లు అనువాదం చేస్తే తప్ప గిరిజన పిల్లలు స్కూలుకు రాని పరిస్థితి వుంది. ఇక ఇంగ్లీషు రుద్దితే బడి మానేస్తారు తప్ప అద్భుతంగా రాణించలేరు. ఇంట్లో తెలుగు, ఊరిలో తెలుగు, సమాజమంతా తెలుగు వినిపిస్తోంది. పుట్టిన దగ్గర నుండి తెలుగు వింటూ, మాట్లాడు తుంటారు. కనుక తెలుగులో క్లిష్టమైన విషయాన్ని కూడా అర్థం చేసుకోడానికి అవకాశం వుంది. ఇంగ్లీషు భాషలో అర్థం చేసుకోవడం కష్టం. ఇంగ్లీషు తెలియని ఇళ్ళు, సమాజం నుండి వివరణ అడిగి తెలుసుకునే అవకాశం తక్కువ. అందువలన ప్రాథమిక విద్యా స్థాయిలో... ఆంగ్ల మాధ్యమం లో విషయ పరిజ్ఞానం, జ్ఞాన సంపాదన కష్టం. పైగా పేదలు తమ పిల్లలకు డబ్బు పెట్టి ట్యూషన్‌కు పంపించలేరు. టీచర్లను పెట్టి చదివించుకోలేరు. అన్ని విధాలా పేదల పిల్లలు ఇంగ్లీషు మాధ్యమంలో నష్టపోవడం ఖాయం. డబున్న వాళ్లకు అన్ని అవకాశాలు వుంటాయి గనుక ఏ మాధ్యమ మైనా ఫర్వాలేదు. ముందుగా ప్రతి ఒక్కరికి చదువు అన్నది నినాదంగా..దేశంలో జాతీయోద్యమంగా సాగాలి.

## ప్రజలు సుఖంగా ఉండడం బాబుకు ఇష్టం లేదు

**ఏలూరు,జూన్2(జై భీమ్ న్యూస్):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలు సుఖశాంతులతో ఉండటం కూటమి ప్రభుత్వానికి ఇష్టం లేదని మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు విమర్శలు గుప్పించారు. ఇంటికి వెళ్ళి రేషన్ అందించే పద్ధతి తీసేయడంపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సీజ్ ది షిప్ ను స్టాక్ ది షిప్ గా మార్చేశారని రేషన్ బియ్యం కోసం వెళ్లి వృద్ధురాలు మరణించిన ఘటన తమను తీవ్రంగా కలిచి వేస్తుందన్నారు. ఏడాది కాలంలో ఒక్కరినైనా రేషన్ వ్యాన్ నిర్వాహకులు అక్రమాలకూ పాల్పడ లేదని, ఏజెన్సీ లో రేషన్ బియ్యం కోసం గర్భిణీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు మాజీ మంత్రి కారుమూరి పేర్కొన్నారు.అయితే, గెలిచిన వెంటనే ప్రగల్భాలు పలికిన మంత్రులు.. ధాన్యం కొనుగోలు చేస్తే రైతులకు సకాలంలో డబ్బులు ఇవ్వటం లేదని కారుమూరి నాగేశ్వరరావు ఆరోపించారు.

# గ్రంథాలయాల ఆవశ్యకతను గుర్తించాలి

**పాఠశాల్లలో పుస్తక పఠనంపై ఆసక్తి పెంచాలి**
**స్కూలుకో గ్రంథాలయం ఏర్పాటు చేయాలి**

**నిజామాబాద్,,జూన్2(జై భీమ్ న్యూస్):**

సెల్‌ఫోన్లు అందుబాటులోకి వచ్చాక రానురాను గ్రంథాలయాల ప్రాధాన్యం తగ్గుతోంది. పిల్‌ల్లో సృజనాత్మకతను పెంచాల్సిన అవసరం ఉంది. అందుకు పుస్తక పఠనం అవసరం. ఇది గ్రంథాలయాలతోనే సాధ్యం. అయితే ఇంటర్‌నెట్ అందుబాటులోకి వచ్చాక గ్రామాల్లో వీటిపై పెద్దగా ఆసక్తి చూపడం లేదు. అయితే గ్రంథాలయాలను పటిష్టం చేసుకుంటూ, ఇంటర్‌నెట్‌ను కూడా అందుబాటులోకి చేసుకునే విధంగా చూడాలని నిపుణులు సూచిస్తున్నారు. పిల్లలకు కనీసం చదవడం, రాయడం వంటి విషయాలపై అవగాహన కల్పించాలని ఎస్.సి.ఇ.ఆర్.టి ఒక కార్యక్రమాన్ని చేపట్టింది. ఇటువంటి కార్యక్రమాలను దేశవ్యాప్తంగా నిర్వహించాలి. అసెంబ్లీ నియోజక వర్గాల్లో కూడా చిన్న, చిన్న పుస్తక మహోత్సవాలను నిర్వహించి స్థానిక రచయితలను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా సాహిత్యాన్ని పరిపుష్టం చేయవచ్చు. గ్రామీణ ప్రాంతాలలో కూడా గ్రంథాలయాలను ఆధునీకరించాలి. పుస్తకాల పఠనంపై ఆసక్తి తగ్గడంతో ఊరూరా గ్రంథాలయాలు నెలకొల్పాలన్న లక్ష్యం నీరుగారిపోతోంది. అంతెందుకు స్కూళ్లలో కూడా గ్రంథాలయాలు అతంతగానే ఉంటున్నారు. పాఠ్యపుస్తకాలు తప్ప ఇతర గ్రంథాలు అందుబాటులో ఉండడం లేదు. రెఫరెన్స్ పుస్తకాలు కూడా దొరకడం లేదు. డబ్బుండి కొనుక్కునే వారికి తప్ప పుస్తకాలు లేక లైబ్రరీలు నిరసించి పోతున్నాయి. అంతకుమించి నేటి విద్యార్థుల్లో పఠనాసక్తి తగ్గుతోంది. కేవలం పాఠ్య పుస్తకాలకే పరిమితం అవుతున్నారు. ప్రభుత్వ కళాశాలలు తగ్గడం, సామాజిక శాస్త్రాలు చదివిన వారికి తగిన ఉపాధి అవకాశాలు లేకపోవడం వల్ల ఆ శాస్త్రాలపై నేటి యువత మొగ్గుచూపటం లేదు. తద్వారా సమాజంతో బంధానికి దూరమౌతున్నారు. పాఠశాలల్లో ఒకప్పుడు లైబ్రేరియన్లు వుండేవారు. ఇప్పుడు ఆ పోస్టులు భర్తీ కావడం లేదు. ఫలితంగా విద్యాలయాల్లో విద్యార్థులకు పాఠశాలల్లో లభిస్తున్న పుస్తకాలపై అవగాహన కలగడం లేదు. ఇటువంటి పరిస్థితులలో సాహితీవేత్తలు, భాషాభిమానులు, స్వచ్ఛంద సంస్థలు గ్రంథాలయ ఉద్యమాలు వంటివి మరోసారి ప్రారంభించాల్సిన అవసరం వుంది. ఈ రోజుల్లో పుస్తక ప్రచురణ కష్టసాధ్యంగా మారింది. పాలకుల నుండి కూడా పెద్దగా ప్రోత్సాహం లభించడం లేదు. కేవలం పోటీ పరీక్షల కోసం ముద్రించే పుస్తకాలకు మాత్రమే డిమాండ్ ఉంటోంది. యువతలో ఎక్కువ మంది సినీ సాహిత్యానికే ప్రాధాన్యత ఇస్తున్నారు. 'యునెస్కో' అంచనా ప్రకారం ప్రతి ఐదువేల మందికి ఒక గ్రంథాలయం ఉండాలి. మన దేశంలో కేవలం 75 వేల గ్రంథాలయాలు ఉన్నాయనేది ఒక అనధికార అంచనా. గ్రంథాలయాల్లో పోస్టుల భర్తీ కూడా సక్రమంగా జరగడం లేదు. చాలా గ్రంథాలయాలను ఆధునీకరించడం లేదు. లైబ్రరీలలో పాత పుస్తకాలే దర్శనమిస్తున్నాయి. గ్రంథాలయ వారోత్సవాలని కూడా మొక్కుబడిగానే నిర్వహిస్తున్నారు. ఆ రోజుల్లోనే అయ్యంకి రమణయ్య గ్రంథాలయాల అభివృద్ధికి పది ఎకరాల స్థలాన్ని దానం చేసి 'గ్రంథాలయ ఉద్యమ పిత' గా పేరు పొందారు. ఇప్పుడు గ్రంథాలయ ఉద్యమం మరోమారు చేయాల్సి ఉంది. ప్రతి పాఠశాలలో గ్రంథాలయాలను అభివృద్ధి చేయాల్సి ఉంది.

## రాష్ట్రంలో నియంత పాలన

**గుంటూరు,జూన్2(జై భీమ్ న్యూస్):**

ఆటవిక దేశాల్లోని నియంతల పాలనలో కొనసాగే అరాచకాన్ని ఏపీలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డిమండిపడ్డారు. గుంటూరు జిల్లా జైలులో రిమాండ్‌లో ఉన్న మాజీ ఎంపీ నందిగం సురేష్, పార్టీ నేత తురకా కిషోర్‌లను మాజీమంత్రి రాంబాబుతో కలసి ఆయన పరామర్శించారు. అనంతరం జైలు బయట మీడియాతో మాట్లాడుతూ.. రెడ్‌బుక్ పేరుతో అధికార దుర్వినియోగానికి పోలీస్ యంత్రాంగాన్ని వినియోగించుకోవడం అత్యంత ప్రమాదకరమనే విషయాన్ని చంద్రబాబు గ్రహించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చట్టాల ప్రకారం పనిచేయాల్సిన పోలీసులు చట్టాలను తమ చేతుల్లోకి తీసుకుంటే ఏర్పడే దారుణాలను ఇప్పటికే రాష్ట్రం అంతా చూస్తున్నారని అన్నారు. దీనిపై పౌరసమాజం కూడా గళం విప్పాలని, లేని పక్షంలో సమాజానికే రక్షణం లేకుండా పోతుందని సజ్జల ఆందోళన వ్యక్తం చేశారు. గత ఏడాది ఎన్నికల ఫలితాలు ఏర్పడిన నాటి నుంచి రాష్ట్రంలో హింసాకాండ ప్రారంభమైంది. కొత్త ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించే లోగానే రాష్ట్ర వ్యాప్తంగా దాడులు, దౌర్జన్యాలు, హత్యాకాండలతో టీడీపీ శ్రేణులు చెలరేగిపోయాయి. ప్రభుత్వం ఏర్పడిన తరువాత వాటి కొనసాగింపుగా పోలీసులతో అక్రమ కేసులు బనాయించడం, అరెస్ట్‌లు చేయించడం వంటి రాజ్యహింస ప్రారంభించారు. ముందుగా సోషల్ మీడియా యాక్టివీస్ట్‌లపై అధికార దుర్వినియోగంకు పాల్పడుతూ పోలీసుల ద్వారా తప్పుడు కేసులు బనాయించారు. పెద్ద ఎత్తున వారిని అరెస్ట్ చేసి జైలుపాలు చేశారు. తరువాత దశలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై దృష్టి సారించారు. అసలు ఎటు-వంటి తప్పు చేయకపోయినా సరే, ఒక ప్రణాళిక ప్రకారం స్క్రిప్ట్ సిద్దం చేయడం, దానికి అనుగుణంగా అరెస్ట్‌లు, జైళ్ళకు పంపడం చేస్తున్నారు. ఇక మూడోదశలో భాగంగా సామాన్యులు, జర్నలిస్ట్‌లపై కూడా రాజ్యహింసను ప్రయోగిస్తున్నారు. ఈ మొత్త వ్యవహారానికి చట్టాలకు అనుగుణంగా పనిచేయాల్సిన పోలీస్ వ్యవస్థను, రాజకీయ ఒత్తిళ్ళతో ఇష్టారాజ్యంగా పనిచేయాలంటూ ప్రోత్సహించారు. దాని పరిణమాలే ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న స్టేట్ స్పాన్సర్డ్ టెర్రర్. ఇది ఇలాగే కొనసాగితే మొత్తం సమాజమే అశాంతిమయం అవుతుంది. రక్షించాల్సిన పోలీసులే చట్టాలను తమ చెప్పుచేతల్లోకి తీసుకుని, ఇష్టం వచ్చినట్లు- వ్యవహరిస్తే ప్రజలకు రక్షణ లేని పరిస్థితి ఎదురవుతుంది. తక్షణం పౌరసమాజం దీనిపై స్పందించాల్సిన అవసరం ఉంది. ఈ విపరిణామాలు ప్రజాస్వామిక వ్యవస్థకే చేటు- కలిగిస్తాయన్నారు. మాజీ ఎంపీ నందిగం సురేష్ మీద పన్నెండు కేసులు నమోదు చేశారు. తప్పుడు కేసులో అరెస్ట్ చేసి, జైలుకు పంపారు. ఒకదాని తరువాత మరొకటి చొప్పున కేసులు నమోదు చేయడం, బెయిల్ పై బయటకు రాగానే పాత కేసులో అరెస్ట్ అంటూ జైలుకు పంపడం చేస్తున్నారు. పార్టీ నాయకుడు తురకా కిషోర్ మీద కూడా ఇలాగే గతంలో జరిగిన సంఘటనలను తవ్వితీసి, వాటికి బాధ్యుడుగా చూపుతూ అర్థంలేని ఘటనల్లో అరెస్ట్ చూపుతున్నారు. ఆయన బెయిల్ తెచ్చుకునేందుకు సిద్దపడుతుండటంతో, బయటకు రాగానే మరో పీటీ- వారెంట్‌తో సిద్దంగా ఉన్నారు. ఎటు-వంటి ఆధారాలు లేకుండా ఒక స్క్రిప్ట్‌ను సిద్దం చేసుకుని దాని ప్రకారం కేసులు నమోదు చేస్తున్నారు. రాజకీయ అవసరాల కోసం పోలీసులను వినియోగించుకోవడం మొదలుపెట్టడంతో మొత్తం పోలీస్ వ్యవస్థ గాడి తప్పింది. దానికి నిదర్శనమే తెనాలిలో ముగ్గురు యువకులను నడిరోడ్డుపై పట్టపగలు సీఐ స్థాయి అధికారులే లాఠీలతో హింసించడం. ఎక్కడో ఆటవిక రాజ్యం ఉన్న దేశాల్లో ఇటు-వంటి సంఘటనలు జరుగుతాయని తెలుసు. కానీ ప్రజాస్వామిక వ్యవస్థలో శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసులు, న్యాయస్థానాలు చేసే విచారణను, నేర నిర్ధారణను, శిక్షను కూడా తామే అమలు చేస్తున్నారు. అలాంటప్పుడు ఇక న్యాయ వ్యవస్థ ఎందుకు ఉన్నట్లు మొత్తం రాజకీయ నాయకత్వం ఇచ్చిన దన్నుతో పోలీసులు చట్టాలను తమ చేతుల్లోకి తీసుకుంటున్నారు. రాష్ట్ర సీఎం, ఆయన కుమారుడు స్వయంగా రెడ్‌బుక్ పాలనను సాగిస్తున్నామని బహిరంగంగా ప్రకటించి, దాని ప్రకారం పనిచేసిన వారికే రివార్డులు ఉంటాయని చెప్పడం వల్లే ఇటు-వంటి దారుణమైన పరిణామాలు జరుగుతున్నాయి. దీనినే కొనసాగితే సమాజంలో అరాచకం ప్రబలుతుంది. సామాన్యుడు బతకడమే కష్టమవుతుందన్నారు. నెల్లూరులో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపారు. దానిపై ఇద్దరు ఎమ్మెల్సీలు, కాకాణి కుమార్తె జిల్లా కలెక్టర్‌ను కలవడానికి వెడితే వారిపైన కూడా కేసులు పెట్టడం చూస్తుంటే, ఇక ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా అనే అనుమానమే కలుగుతోంది. ఇటు-వంటి దుష్ట సంప్రదాయం తమను కూడా చుట్టు-ముడుతుందనే ఆలోచన చంద్రబాబుకు కలగడం లేదు. చట్టాలను పక్కకుపెట్టి, ఒక మాఫియా సైన్యాన్ని తయారు చేసుకుంటు-న్నారు. తాము చెప్పినట్లు- వినని వారిని వీఆర్‌కు పంపడం, సస్పెండ్ చేయడం వంటివి చేస్తున్నారు. ఇటువంటి తప్పుడు కేసులపై న్యాయపోరాటం చేస్తాం. మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ఆరోగ్య పరిస్థితిని దారుణమైన స్థితికి తీసుకువచ్చారు. అలాగే పల్నాడు జిల్లాలో హరికృష్ణ అనే యువకుడిని అరెస్ట్ చేసి స్టేషన్‌లో పెట్టి చిత్రహింసలకు గురి చేశారు. పోలీస్ స్టేషన్ వద్దకు వెళ్లి తన కుమారుడిని చూపించమంటే, అసలు మా ఆధీనంలోనే లేడని పోలీసులు జవాబు చెప్పారు. స్టేషన్ వద్ద నుంచి వెళ్ళకపోతే హరికృష్ణ కుటుంబ సభ్యులపైనే కేసులు పెడతామని పోలీసులు బెదిరించారు. హరికృష్ణపై ఏకంగా హత్యాయత్నం కేసు నమోదు చేశారు. మేజిస్ట్రేట్ వద్ద తనను హింసించారని చెబితే ఆయనను ఆసుపత్రికి పంపారు. ఆ ఆసుపత్రిలోని వైద్యాధికారులను పోలీసులకు అనుకూలంగా రిపోర్ట్ ఇవ్వాలంటూ ఒత్తిళ్లు వస్తున్నాయి. హరికృష్ణ నడవలేని స్థితిలో ఉన్నారు. ఇప్పటి వరకు హరికృష్ణను కలిసేందుకు ఆయన తల్లిదండ్రులకు, కుటు-ంబసభ్యులకు కనీసం ములాఖత్ కూడా ఇవ్వకుండా కక్షసాధిస్తున్నారు. ఫిర్యాదు ఇచ్చిన వారిని వదిలేసి, ఎవరిమీద ఫిర్యాదు ఇచ్చారో వారితోనే ఫిర్యాదు తీసుకుని కేసులు నమోదు చేస్తున్నారు.

## ఫీజుల నియంత్రణలో ప్రభుత్వం విఫలం

**దోపిడీ సాగుతున్నా పట్టించుకోని వైనం**

**విజయవాడ,జూన్2(జై భీమ్ న్యూస్) :**

ఫీజుల నియంత్రణలో ప్రభుత్వం విఫలం అవుతోంది. ఏటా హామీలు తప్ప నియత్రణ జరగడం లేదు. దోపిడా సాగుతున్నా పట్టించుకోని వైనం కనిపిస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇంకా తల్లికి వందనం అందలేదు. ఎంత మంది పిల్లల్ని చదివిస్తున్నా అందరికీ తల్లికి వందనం ఇస్తామంటూ కూటమి నేతలు ఎన్నికలకు ముందు ప్రకటించారు. పాఠశాలల ప్రారంభం రోజు అంటే జూన్ 12న తల్లుల ఖాతాల్లో ఈ డబ్బులు వేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుఇటీవలే ప్రకటించారు. దాని కోసం చాలా మంది తల్లిదండ్రులు ఎదురు చూస్తున్నారు. ఎందుకంటే సర్కార్ తోడ్పాటుతోనే పిల్లలను చదివించే అవకాశం కలుగుతుంది. ఒక్కో జిల్లాలో ఉన్న ప్రైవేట్ పాఠశాలల్లో సుమారు లక్ష మందికి పైగానే విద్యాభ్యాసం చేస్తున్నారు. ఈ విద్యార్థుల తల్లిదండ్రులు అందరూ లక్షల్లో ఫీజులుకట్టాల్సి ఉంది. నర్సరీ స్థాయి నుంచే ఫీజుల రూపంలో రూ.25 నుంచి రూ.50వేల వరకు ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలలు వసూలు చేస్తున్నాయి. విద్యార్థి తరగతి పెరిగే కొద్దీ ఫీజుల భారం కూడా పెరుగుతూ పోతోంది. హాస్టల్ ఫీజులు, పుస్తకాలు, యూని ఫామ్స్ ఇలా అన్నింటికీ లక్షల్లోనే ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఉంది. ఇంట్లో ఇద్దరు పిల్లల ఉంటే పుస్తకాలు, యూనిఫాం తీసుకోవాలంటే రూ.లక్ష నుంచి రెండు లక్షల వరకు ఖర్చు చేయాల్సి వస్తోంది. ఇక ఇంటర్, ఇంజినీరింగ్ చదివే విద్యార్థులకు అయితే వారు చదివే కళాశాలలను బట్టి ఒక్కొక్కరికి హాస్టల్, ఫీజులకు రూ.3 లక్షల వరకు ఖర్చు వస్తోంది. టెక్నో, సిబ్యాచ్, నీట్, ఎంసెట్, జెఇఇ, జెఇఇ అడ్వాన్స్‌డ్ తదితర వాటికి మరింత అదనంగా ఫీజులు చెల్లించాల్సి ఉంటుంది. ఇవన్నీ తడిసి మోపెడు అవుతున్నాయి. ఈ ఫీజులను ఎలాగూ నియంత్రించ లేకపోతున్నారు. అందుకే ప్రభుత్వం అందించే సాయం కోసం ఎదురు చూస్తున్నారు. డబ్బున్న వారికి ఇది పెద్ద సమస్య కాకున్నా సామాన్యులు, చిరుద్యోగులకు పెనుభారంగానే మారుతోంది. ఫీజుల నియంత్రణ అంటూ ప్రభుత్వాలు చెబుతున్న మాటలు నీటిమూటలుగానే మిగులుతున్నాయి. ఒకప్పుడు విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో విద్యాలయా నికి వెళ్లే వారు. కార్పొరేట్ విద్యా వ్యాపారం రాకతో చదువు ఖరీదైనదిగా మారింది. గడిచిన దశాబ్ద కాలంలో వందలు వేలుగా, వేలు లక్షల్లాగా ఫీజులు పెరిగాయి. కార్పొరేట్ పాఠశాల అంటే చాలు లక్షల్లోనే ఫీజులను రెడీ చేసుకోవాల్సిందే. వారికి కనీసం సామాజిక బాధ్యత లేకుండా దోపిడీకి గురి చేస్తున్నారు. ఎల్‌కెజి, యుకేజీ స్థాయికే ఈ స్థాయిలో డబ్బులను తల్లిదండ్రులతో లాగేస్తున్నారు. తమ పిల్లలు జీవితంలో స్థిర పడాలన్న ఉద్ధేశంతో తల్లిదండ్రులు వారి కష్టాన్ని మొత్తం ఫీజుల రూపంలో ప్రయివేటు-, కార్పొరేట్‌కు ధారబోస్తున్నారు. ప్రభుత్వం ఫీజలు నియంత్రించాలని కోరుతున్నా పాలకులు పట్టంచుకోవడం లేదు.

## విద్యారంగ బడ్జెట్ పెరగాలి


**అప్పడే విద్యారంగ అభివృద్ధి సాధ్యం**

**న్యూఢిల్లీ,,జూన్2(జై భీమ్ న్యూస్):**

కేజ్రీవాల్ సిఎంగా ఉన్న సమయంలో ఢిల్లీ రాష్ట్రం విద్యారంగానికి తన బడ్జెట్‌లో అత్యధికంగా 25శాతం నిధులను కేటాయించగా వెనుకబడిన రాష్ట్రంగా చెప్పుకొనే బీహార్ తన బడ్జెట్‌లో విద్యకు 19శాతం నిధుల్ని కేటాయించింది. చివరకు జార్ఖండ్ కూడా తన బడ్జెట్‌లో 16శాతం నిధుల్ని కేటాయించింది. ఒక్క తెలంగాణ మినహా దాదాపుగా అన్ని రాష్ట్రాలు విద్యారంగానికి తమ బడ్జెట్‌లలో 10శాతం నుంచి 16శాతం నిధులు కేటాయించినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. పీఆర్‌ఎస్ ఇండియా అనే సంస్థ రూపొందించిన 'స్టేట్ ఆఫ్ స్టేట్ ఫైనాన్సెస్' రాష్ట్రాల ఆర్థిక స్థితిగతులు అనే నివేదికలో ఈ వాస్తవాలు వెల్లడి అయ్యాయి. 2014-15 బ్జడెట్‌లో 10.89శాతం నిధులను కేటాయించిన 2021-22లో రాష్ట్ర బ్జడెట్ పరిమాణం రూ.2 లక్షల 30 వేల కోట్లు. ఇందులో విద్యారంగానికి కేటాయించినది రూ.15,608 కోట్లు (6.78శాతం). తెలంగాణలో అక్షరాస్యత రేటు 71.08 శాతం. దేశంలో అక్షరాస్యత సగటు రేటు 77.7శాతం. అక్షరాస్యతలో దేశంలో తెలంగాణది 24వ స్థానం. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 281 బీసీ గురుకులాలు; 192 మైనార్టీ గురుకులాలు ఉండగా వీటిల్లో ఒక్కదానికి కూడా సొంత బిల్డింగ్ లేదు. 268 ఎస్సీ గురుకులాలు ఉండగా అందులో 150 ఇప్పటికీ కిరాయి భవనాల్లో ఉన్నాయి. 180 ఎస్టీ గురుకులాలు ఉండగా అందులో 30 ఇంకా అద్దె భవనాల్లో ఉన్నాయి. ఎస్సీ ఎస్టీ బీసీ హాస్టళ్లు 1700కు పైగా ఉండగా అందులో 4 లక్షల మంది విద్యార్థులు చదువుకొంటున్నారు. ఈ భవనాల్లో అత్యధికం శిథిలావస్థకు చేరాయి. స్టూడెంట్ల సంఖ్యకు సరిపడా డార్మెటరీలు, డైనింగ్ హాల్స్, వాష్‌రూములు లేవు. బాత్‌రూములకు రోజూ నీరు రాదు. దాంతో 3, 4 రోజులకొకసారి మాత్రమే స్టూడెంట్లు స్నానం చేయగలుగుతున్నారు.తెలంగాణలో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు అని ప్రకటించిన సిఎం రేవంత్ ముందుగా ఉన్న సంక్షేమ స్కూళ్లను పటిష్టం చేయాల్సి ఉంది.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు







**హనుమకొండ పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**

**తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలలో జాతీయ జెండాను ఎగురవేసిన మంత్రి కొండ సురేఖ**

**వేడుకలలో పాల్గొన్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, జిడబ్ల్యూఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, తదితరులు**

హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

హనుమకొండ పోలీస్ కమీషనరేట్ కార్యాలయ ఆవరణలోని పరేడ్ గ్రౌండ్స్ లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ప్రత్యేక వాహనంలో మంత్రి కొండా సురేఖ, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ పోలీస్ పరేడ్ ను పర్యవేక్షించారు. వివిధ పోలీస్ విభాగాలు పరేడ్ లో పాల్గొన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, జిల్లా సమగ్ర ప్రగతి ని వివరిస్తూ రాష్ట్ర మంత్రి కొండా సురేఖ సందేశం ఇచ్చారు. రాష్ట్ర సాధనలో అమరులైన వారి కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ, వైద్య ఆరోగ్య, వ్యవసాయ, ఆర్టీసీ, జిల్లా గ్రామీణ అభివృద్ధి, పౌరసరఫరాలు, మత్స్య, తదితర శాఖలు ప్రభుత్వ పథకాలను తెలియజేస్తూ తయారు చేసిన శకటాలు ఆకట్టుకున్నాయి. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను తెలియజేస్తూ ఆకట్టుకునేలా రూపొందించిన ఆయా శకటాల సంబంధిత శాఖల అధికారులకు మంత్రి కొండా సురేఖ అభినందనలు తెలియజేశారు. పలు గీతాలకు విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. పలువురు పోలీస్ అధికారులకు మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా సేవా పతాకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, మేయర్ గుండు సుధారాణి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, ఇతర జిల్లా అధికారులతో పాటు ప్రజలు పాల్గొన్నారు.

పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన రాష్ట్ర అవతరణ వేడుకలకు ముందుగా అదాలత్ జంక్షన్ లోని అమరవీరుల స్తూపం వద్ద అమరవీరులకు రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అమరవీరులకు నివాళులు అర్పించిన అనంతరం పోలీస్ పరేడ్ గ్రౌండ్ కు బయలుదేరారు.



## క్రైస్తవుల ఏళ్ల నిరీక్షణ ఫలించిన రోజు

**ఎన్నికల్లో ఇచ్చిన హామీ నెరవేర్చిన ప్రభుత్వం ఎమ్మెల్యే నాయిని**

**జిల్లా ఎమ్మెల్యేల సమిష్టి కృషి వలన క్రైస్తవ స్మశాన వాటికకు 3 ఎకరాల భూమి కేటాయింపు**

**నేడు సీబీసీ చర్చ్ లో అందరి సమక్షంలో సంఘ కాపరులకు జీఓ కాపీని అందించిన ఎంపీ కావ్య ,ఎమ్మెల్యేలు నాయిని,కే ఆర్..**




హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

హనుమకొండలోని సెయింట్ బాప్టిస్ట్ చర్చ్ లో జరిగిన వరంగల్ పశ్చిమ క్రైస్తవ సమాజము ఏర్పాటు చేసిన కృతజ్ఞత అభినందన సభ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట శాసన సభ్యులు కేఆర్ నాగరాజు, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ%ౌ% ప్రజా ప్రభుత్వంలో నిత్యం ప్రజల సమస్యల పరిష్కారినికి పాటు పడుతున్నాం. క్రైస్తవుల సోదరుల సహాయ సహకారాలతో ఎమ్మెల్యేగా విజయం సాధించిన.. మీరిచ్చిన గెలుపులో మీకోసం శ్రమించడం గొప్ప అవకాశం.. గెలిచిన 16 నెలల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చి ప్రజల ముందుకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. రెండు అతిపెద్ద నగరమైన త్రినగరిలో అన్ని కులాలకు, మతాలకు సమానంగా అభివృద్ధి చేస్తాం.. సమిష్టి కృషి ఫలితమే 3 ఎకరాల భూమిని ప్రభుత్వం నుంచి కేటాయించడం. మడికొండలో స్థలం కేటాయింపుకు స్థానిక శాసన సభ్యుడి కృషి ఉన్నది. గౌరవ ముఖ్యమంత్రి రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడుతున్నారని, గత పాలకుల హయాంలో జరగని అభివృద్ధి పనులు నేడు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నదని చెప్పడంలో అతిశయోక్తి లేదు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు,ఎంపీ గారు ప్రభుత్వం అందజేసిన 3 ఎకరాల జీఓ కాపీని చర్చి పెద్దలకు,సంఘ కాపరులకు అందజేశారు. తమ మత విశ్వాసుల ఏళ్ల నిరీక్షణ ఫలించిన సందర్భంగా సంఘపెద్దలు, కాపరులు ఎమ్మెల్యేలను స్నంనించుకుని తమ కృతజ్ఞతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆనంద్,రామ కృష్ణ ,డిన్న,అనిల్ కుమార్,శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాజీపేట రైల్వే జంక్షన్ బలోపేతానికి ఫలించిన ఎంపీ కృషి

**వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తుల పట్ల సాలుకూలంగా స్పందించిన రైల్వే జీఎం**

**కాజీపేట రైల్వే ఉద్యోగుల భర్తీకి రైల్వే గ్రీన్ సిగ్నల్**

**కాజీపేట రన్నింగ్ డిపో సిబ్బందిని తరలింపు నిలిపివేసిన రైల్వే అధికారులు**

**రైల్వే బస్టాండు స్థల కేటాయింపు విషయంలో ఎంపీ గారి విజ్ఞప్తి పట్ల సానుకూలంగా స్పందించిన రైల్వే జిఎం**

**బస్టాండు నిర్మాణానికి కావాల్సిన ప్రత్యాన్మయ స్థలపర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం**

హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

కీలకమైన కాజీపేట జంక్షన్ ప్రాముఖ్యతను తగ్గకుండా చూడాలన్న వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తి పట్ల రైల్వే జిఎం సానుకూలంగా స్పందించారు. గతంలో కాజీపేట లోకో రన్నింగ్ డిపో సిబ్బందిని విజయవాడ ఇతర ప్రాంతాలకు బదిలీ చేయకూడదన్నారు. ఉద్యోగులకు భర్తీని సైతం నిలిపివేయడంతో ఉద్యోగులపై భారం పడుతుందన్న విషయాన్ని రైల్వే జిఎం అరుణ్ కుమార్ జైన్ దృష్టికి ఎంపీ తీసుకువెళ్లారు. ఈ మేరకు త్వరలోనే ఉద్యోగాలు భర్తీ చేస్తామని రైల్వే జిఎం అరుణ్ కుమార్ ఎంపీకి వివరించారు. కాజీపేట రైల్వే స్టేషన్ ప్రాముఖ్యతను కాపాడేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని వరంగల్ ఎంపీ కలెక్టర్ కడియం కావ్య అన్నారు. కాజీపేట రైల్వే జంక్షన్ బలోపేతానికి కృషి చేస్తానని ఎంపీ డా.కడియం కావ్య స్పష్టం చేశారు. కాజీపేట రైల్వే బస్టాండ్ నిర్మాణం కొరకు త్వరితగతిన స్థల కేటాయింపు నిర్ణయం తీసుకోవాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య రైల్వే జీఎంని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు రైల్వే జీఎం సానుకూలంగా స్పందించినట్లు ఎంపీ తెలియజేశారు. రైల్వే విస్తరణ, వారి అవసరాల కోసం రాష్ట్ర ప్రభుత్వ సమాన విలువ గల భూమిని కేటాయించడానికి సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చూపిన భూమిని విషయంలో రైల్వే అధికారులు ఆమోదం తెలిపితే త్వరితగతిన రైల్వే బస్టాండ్ పనులు వేగంగా జరుగుతాయని తెలియజేశారు. బస్టాండ్ ఏర్పాటుతో ప్రయాణికులకు మరిన్ని మెరుగైన రవాణా సేవలు అందించబడతాయి అన్నారు.



## తెలిసిన వ్యక్తుల పేర్లతో బురిడీ.. ఆదమరిస్తే వాట్సప్ గల్లంతు!

**ఖాతాలు అధీనంలోకి తెచ్చుకుంటున్న వైనం**

**ఇది వాట్సప్ లోకం. చాలామంది దానిని చూడకుండా ఎక్కువసేపు ఉండలేరు. అందుకే సైబర్ నేరగాళ్లు దానిపై కన్నేశారు**

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

ఆదమరిస్తే వాట్సప్‌ను కొట్టేస్తున్నారు. అంటే అందులోని ఫోన్ నంబర్లు, ఫొటోలు, వీడియోలు, వృత్తిపరమైన...వ్యక్తిగతమైన సమాచారం అంతా చోరీ చేయడం అన్నమాట. వనజ ఒక గృహిణి. ఇటీవల ఆమె పిల్లలు చదువుతున్న విద్యాసంస్థలో పనిచేసే ఉపాధ్యాయురాలి ఫోన్ నంబర్ నుంచి ఒక మెసేజ్ వచ్చింది. 'నా వాట్సప్ రీ ఇన్‌స్టాల్ చేసుకుంటున్నా.. పొరపాటున నా నంబర్ బదులు మీది ఇచ్చా... కోడ్ మీకు వచ్చింది.. దాన్ని నాకు పంపండి' అన్నది దాని సారాంశం. తెలిసిన వ్యక్తే కదా అన్న ఉద్దేశంతో వనజ తనకు వచ్చిన కోడ్‌ను ఆమెకు పంపారు. అంతే.. వెంటనే వనజ వాట్సప్ పనిచేయడం మానేసింది. ఏమైందో అర్థం కాక ఆమె అయోమయానికి గురయ్యారు. నిపుణులతో మాట్లాడితే వాట్సప్‌ను నేరగాళ్లు వారి అధీనంలోకి తెచ్చుకున్నారని చెప్పారు.

**ఇలా పావులు కదుపుతారు...**

సైబర్ నేరగాళ్లు రకరకాల మార్గాల్లో అనేక మంది ఫోన్ నంబర్లు, ఫొటోలు, మెయిల్ ఐడీల వంటి వివరాలు సంపాదిస్తారు. వాటి ద్వారా పావులు కదపడం మొదలు పెడతారు. సమాచారాన్ని తస్కరించేందుకు వారి ఫోన్లో ఆయా వ్యక్తుల వాట్సప్‌ను ఇన్‌స్టాల్ చేసేందుకు ప్రయత్నిస్తారు. వనజకు మెసేజ్ పంపినట్లే ఇతరులకు కూడా మెసేజ్ పంపి కోడ్ కోసం తొందర పెడతారు. కోడ్ పంపితే వనజకు ఎదురైన అనుభవమే వారికీ ఎదురవుతుంది. వాట్సప్ నేరగాడి అధీనంలోకి వెళ్లిపోతుంది.

**గొలుసుకట్టు కథ మొదలు..**


ఇదొక గొలుసుకట్టు మోసం. ఒకరి వాట్సప్ అధీనంలోకి తెచ్చుకోగానే నేరగాడు అందులో ఉన్న వారందరికీ మెసేజ్‌లు పంపడం మొదలుపెడతాడు. వాట్సప్ రీయాక్టివేషన్‌లో భాగంగా పొరపాటున తన నంబర్ బదులు మీ ఫోన్ నంబర్ ఇచ్చానని మళ్లీ పాత కథే చెబుతాడు. వచ్చిన కోడ్‌ను తనకు పంపమని అడుగుతాడు. అడుగుతున్నది తెలిసిన వ్యక్తి, ఫోన్ నంబర్ కూడా తెలిసిన వారిదే కాబట్టి సాధారణంగా ఎవరికీ అనుమానం రాదు. వచ్చిన కోడ్‌ను పంపుతారు. దాంతో వారి వాట్సప్‌లో డేటా మొత్తం చోరీ చేసి వాటి ద్వారా మరింత మందిని బోల్తా కొట్టిస్తాడు. డేటాను అడ్డం పెట్టుకొని బెదిరిస్తాడు. మోసాలకు దిగుతాడు.

**అత్యవసరంగా డబ్బు అవసరం పడిందనీ అడగవచ్చు...**

ఒకసారి మన వాట్సప్ మరో వ్యక్తి అధీనంలోకి వెళితే అందులోని సమాచారంతో సైబర్ నేరగాళ్లు ఎంతకైనా తెగించవచ్చు. మనమే అడిగినట్లుగా అత్యవసరంగా డబ్బు అవసరం పడిందని మెసేజ్‌లు పెట్టవచ్చు. అడుగుతున్నది తెలిసిన వ్యక్తే కదా అని చాలామంది డబ్బు పంపే అవకాశం ఉంది. అలానే మన వాట్సప్‌లో బ్యాంకు ఖాతాకు సంబంధించిన వివరాలు ఉంటే అందులో ఉన్న డబ్బంతా కొట్టేయవచ్చు. చాలామంది ఎవరైనా మిత్రులు, బంధువులు షాపింగ్‌కు వెళ్లినప్పుడు తమ క్రెడిట్‌కార్డును ఫొటో తీసి వారికి పంపుతారు. దాని ద్వారా వారు చెల్లింపులు జరుపుతారు. ఇలా వాట్సప్‌లో ఉన్న క్రెడిట్‌కార్డు ఫొటో నేరగాళ్లకు చిక్కితే దాన్ని దుర్వినియోగం చేస్తారు. ఫొటోలు, వీడియోలను మార్ఫింగ్ చేసి, సోషల్ మీడియాలో పెడతామని బెదిరింపులకు దిగవచ్చు.

**ఎలా బయటపడాలంటే...**

అసలు ఎవరూ కూడా మరో వ్యక్తి నంబర్‌తో వాట్సప్‌ను రీయాక్టివేట్ చేసుకోరు. ఒకవేళ అలా ఎవరైనా చేసినట్లు చెబితే దాన్ని అనుమానించాలి. మళ్లీ అసలు నంబర్ ద్వారా రీయాక్టివేట్ చేసుకోవాలని చెప్పాలి. "ఒకవేళ పొరపాటున కోడ్ పంపడం వల్ల వాట్సప్ నేరగాడి అధీనంలోకి వెళితే అసలు వ్యక్తి వాట్సప్ పనిచేయడం ఆగిపోతుంది. అటువంటప్పుడు తెలిసిన వ్యక్తులకు ఫోన్ చేసి, వారి ఫోన్లలో తన పేరుమీద ఉన్న వాట్సప్ ఖాతా తెరిచి, దాన్ని 'రిపోర్ట్' చేయమని చెప్పాలి" అని సైబర్ ఫోరెన్సిక్ నిపుణులు పాటిబండ్ల ప్రసాద్ సూచించారు. ఎక్కువ మంది రిపోర్ట్ అని కొట్టగానే వాట్సప్ ఆటోమెటిక్‌గా 24 గంటలపాటు ఆ ఖాతాను బ్లాక్ చేస్తుందని, తర్వాత అసలు వ్యక్తి మళ్లీ తన నంబర్ ద్వారా వాట్సప్ రీయాక్టివేట్ చేసుకోవచ్చని ఆయన వివరించారు.



## తెలంగాణ పోలీస్ అకాడమీలో ఘనంగా 12వ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

తెలంగాణ రాష్ట్ర 12వ అవతరణ దినోత్సవాన్ని అకాడమీ ఆవరణలో జూన్ 2న ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా అకాడమీ ఇన్చార్జి జాయింట్ డైరెక్టర్ డి. మురళీధర్, ఐపీఎస్ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఇంచార్జి జాయింట్ డైరెక్టర్ డి. మురళీధర్ ఐపీఎస్ మాట్లాడుతూ... తెలంగాణ సాధన ఉద్యమం ఈ నాటిది కాదని, నేడు మనం జరుపుకుంటున్న తెలంగాణ అవతరణ దినోత్సవం శ్రీకాంతాచారి లాంటి త్యాగధనుల బలిదానం అని వారిని గుర్తుచేశారు. రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి పేదవాడికీ స్థానం కల్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు. ముఖ్యంగా పోలీసు అకాడమీలో శిక్షణా ద్వారా ట్రైనీలకు సమగ్ర శిక్షణను అందించాలన్నదే లక్ష్యమని పేర్కొన్నారు. పౌరులు మొదటగా తమ సమస్యల పరిష్కారం కోసం పోలీస్ స్టేషన్ను ఆశ్రయిస్తారు కాబట్టి, వారికి న్యాయం చేయడం పోలీసు శాఖ కర్తవ్యమని చెప్పారు. ఈ సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ (అడ్మినిస్ట్రేషన్) జి. సునీత మోహన్ మాట్లాడుతూ, ఎన్నో ఏళ్ల పోరాటానికి ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం ఈరోజు 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటోందని, ఇది ప్రతి తెలంగాణ వాసికి గర్వకారణమని అన్నారు. డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర అవతరణ తరువాతనే రాష్ట్ర అభివృద్ధి వేగంగా జరుగుతోందని, అభివృద్ధి ఫలాలు కూడా ఆడుతున్నాయా అని, పోలీసు శాఖ సహా అనేక విభాగాల్లో ముందడుగు పడుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ కు అకాడమీ సిబ్బంది ఘనం గా నివాళు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి జాయింట్ డైరెక్టర్ డి. మురళీధర్ ఐపీఎస్, డిప్యూటీ డైరెక్టర్లు వెంకటేశ్వర్లు, జి. సునీత మోహన్, శ్రీరామ్ మూర్తి, అసిస్టెంట్ డైరెక్టర్లు, డీఎస్పీలు, ట్రైనీ అసిస్టెంట్ మోటార్ ఇన్స్పెక్టర్లు, అకాడమీ సిబ్బంది పాల్గొని ఘనంగా 12 వ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహించారు.






# కృతిక ప్రియ చందనను అబినందిస్తున్న కేయూ వైస్ ఛాన్సలర్

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ విశ్వవిద్యాలయ జాతీయ సేవా పధకం వాలంటీర్, మహిళా ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థిని కృతిక ప్రియ చందన జూన్ 5, 6 తేదిలలో, కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వ, మినిస్ట్రీ అఫ్ యూత్ ఎంపవర్మెంట్ అండ్ స్పోర్ట్స్ అద్వర్యం లో కర్ణాటక రాష్ట్రం లోని, మంగుళూరు లోని, యోనేపోయీ డీమ్డ్ యూనివర్సిటీ లో జరుగు "గ్లోబల్ యూత్ సమ్మిట్ %-% 2025" కు ఎంపిక అయినట్టు విశ్వవిద్యాలయ జాతీయ సేవా పధకం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు, గతం లో కుడా కృతిక ప్రియ చందన జి 20 దేశాల ప్రెసిడెన్సీ వకృత్వ పోటిలలో రాష్ట్ర స్థాయి రెండవ బహుమతి సాదించి, గవర్నర్ తమిళ్ సై నుంచి అబినందనలు పొందారు, న్యూ ఢిల్లీ, పార్లమెంట్ సెంట్రల్ హాల్ లో నిర్వహించిన యూత్ పార్లమెంట్ లో పాల్గొన్నారు, ఐ.ఐ.టి రుర్కి?లో జరిగిన కార్యక్రమం ఏక భారత శ్రేష్ఠ భారత్ కు ఎంపిక అయినట్టు తెలిపారు.

కృతిక ప్రియ చందన ను వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. భిక్షాలు అబినందించారు.



## ప్రాంగణ నియామక పత్రాలు అందుకుంటున్న కొత్తగూడెం ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కాలేజీ కొత్తగూడెం విద్యార్థులు హైదరాబాద్, హైటెక్ సిటీ లోని డి.ఎస్.కే. సాఫ్ట్ వేర్ కంపెనీలో ఫ్రంట్ ఎండ్ డెవలపర్ లు గా 6 గురు కంప్యూటర్ సైన్సు ఇంజనీరింగ్ విద్యార్థులు డి. సత్యారెడ్డి, ఎం. సాయి పవన్, ఎస్. అరవింద్, టి. పుష్కరాణి, ఎం.మనస్వి, ఎం.వర్షిత ప్రాంగణ నియామకాలు పొందినట్టు ప్రిన్సిపాల్ డాక్టర్ టి.జగన్మోహన్ రాజు, యూనివర్సిటీ ప్లేస్ మెంట్ డైరెక్టర్ డాక్టర్ చిర్రా రాజు ఒక ప్రకటనలో తెలిపారు, ఎంపిక అయిన విద్యార్థులు హైదరాబాద్, హైటెక్ సిటీ లో పని చేయవలసి ఉంటుంది, వీరికి వార్షిక వేతనం 6.00 లక్షలు ఉంటుంది అని, మొదటి మూడు నెలలు ట్రైనింగ్ ఉంటుంది అని, అనంతరం హైటెక్ సిటీ లోని డి.ఎస్.కే. సాఫ్ట్ వేర్ కంపెనీ లో పూర్తీ స్థాయిలో పని చేయవలసి ఉంటుంది అని, వీరిని వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం, కాలేజీ ప్లేస్ మెంట్ ఆఫీసర్ డాక్టర్ వి. రాము, అబినందించారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్సీకి రూ.కోటి నగదు బహుమతి!



**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన తొమ్మిది మందికి కోటి రూపాయల నగదు పురస్కారాన్ని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందచేశారు. తెలంగాణ ఉద్యమంలో ప్రజల గుండెల్లో నిలిచిన కవులు కళాకారులు సాహితీవేత్తలు తొమ్మిది మందికి కోటి రూపాయల నగదు పురస్కారం అందిస్తామని తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ రోజున ముఖ్యమంత్రి ప్రకటించారు. అప్పుడే పేర్లు ప్రకటించారు. వారందరికీ రాష్ట్ర అవతరణ వేడుకల సందర్భంగా పెరేడ్ గ్రౌండ్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారికి నగదు పురస్కారం అందించారు. ఎక్కా యాదగిరి రావు, అందెశ్రీ, సుద్దాల అశోక్ తేజ, జయరాజు, పాశం యాదగిరి నేరుగా కోటి నగదు చెక్ ను అందుకున్నారు. దివంగత గూడ అంజయ్య, గద్దర్, బండి యాదగిరి కుటుంబ సభ్యులు నగదు పురస్కారాన్ని అందుకున్నారు. ప్రజాకవి గోరటి వెంకన్న కార్యక్రమానికి హాజుర కాలేదు. కానీ ఆయన కుమార్తె ఆయన తరపున చెక్ అందుకున్నారు. గోరటి వెంకన్న ప్రస్తుతం బీఆర్ఎస్ ఎమ్మెల్సీగా ఉన్నారు. పురస్కారం ప్రకటించినప్పుడు కేసీఆర్ అనుమతితో తీసుకుంటానని చెప్పారు. రూ.కోటి తీసుకోవద్దని చెప్పలేకపోయారు. ఆయననేరుగా తీసుకోకపోయినా కుమార్తెను పంపించారు. మరోవైపు తాను అవార్డును తిరస్కరించానని గతంలో నందిని సిధారెడ్డి చెప్పుకున్నారు. బీఆర్ఎస్ నేతలు అభినందించి వచ్చారు. కానీ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ మాత్రం తిరస్కరించలేదు.

## తెలంగాణా ఆవిర్భావ దినోత్సవంలో ప్రసంగిస్తున్న వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి




**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



తెలంగాణా రాష్ట్ర ప్రగతిలో భాగస్వామ్యం అవుదాం అని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ పరిపాలన భవన ప్రాంగణంలో రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం అద్యక్షతన నిర్వహించిన "తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సంబరాల కార్యక్రమంలో ముఖ్య అతిదిగా పాల్గొని బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు, విశ్రాంత ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించారు, దశాబ్దాల కాల రాష్ట్ర ప్రజల ఆకాంక్ష ప్రత్యేక తెలంగాణా ను సాకారం చేసుకున్నాం, దానికి అసువులు బాసిన అమరులకు శ్రద్ధాంజలి ఘటించాలి అన్నారు, ఆత్మాభిమానం, నీళ్ళు, నిధులు, నియామకాలు, భావోద్వేగాల తెలంగాణా శాంతియుతంగా సాదించటంలో, మహనీయుల స్ఫూర్తి మరువలేము అన్నారు, కాకతీయ విశ్వవిద్యాలయం తెలంగాణా ఉద్యమం లో కీలక పాత్ర వహించింది అన్నారు, మాజీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ కే. జయశంకర్ భూమిక మనకు గర్వకారణం అన్నారు, వారికీ మన కృతజ్ఞతలు తెలియచేయాలి అన్నారు, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం స్వాగత ఉపన్యాసంలో మాట్లాడుతూ రైజింగ్ తెలంగాణా దీశగా, దేశంలోనే నెంబర్ వన్ గా తెలంగాణా ఎదుగుతున్న క్రమంలో మన అందరి తోడ్పాటు అవసరం అన్నారు, అంతకు ముందు జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు ఆచార్య బి. సురేష్ లాల్, డాక్టర్ బి. రమ, డాక్టర్ చిర్రా రాజు, అనితా రెడ్డి తో పాటు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు. ప్రజా సంబంధాల అధికారి డాక్టర్ పృథ్వీ రాజు వల్లాల సంయోజకులుగా వ్యవహరించారు.

## కేయూలో స్పోకెన్ ఇంగ్లీష్ అండ్ కమ్యూనికేషన్ స్కిల్ల్స్

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ విశ్వవిద్యాలయ సెంటర్ ఫర్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచింగ్ (సెల్ట్) అద్వర్యంలో 6 వారాల – స్పోకెన్ ఇంగ్లీష్ అండ్ కమ్యూనికేషన్ స్కిల్ల్స్" పై విశ్వవిద్యాలయ ఇంగ్లీష్ విభాగంలో నిర్వహిస్తునట్టు, సెల్ సంచాలకులు డాక్టర్ ఆర్. మేఘనా రావు ఒక ప్రకటనలో తెలిపారు, ఆసక్తి ఉన్న విద్యార్థులు, గృహిణిలు, బోధనా, బోధనేతర సిబ్బంది జూన్ 14వ తేది లోపు తమ పేర్లను రూపాయలు 1000/ యూనివర్సిటీ విద్యార్థులు, ఇతరులు రూపాయలు 1500/- చెల్లించి నమోదు చేసుకోవాలి అని, జూన్ 16 వ తేది నుంచి తరగతులు ప్రారంభం అవుతాయని ఒక ప్రకటనలో తెలిపారు.

## దశాబద్దాల అనుభం ఏమైంది బాబూ

**గుంటూరు,జూన్2(జై భీమ్ న్యూస్):**

చంద్రబాబు పాలన ఏడాదికి చేరువవుతున్న వేళ.. వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆసక్తికర వ్యాఖ్య చేశారు. దశాబ్దాల అనుభవానికి ఏమైందని.. ఈ ఏడాది కాలంలోనే అడ్డగోలుగా అప్పులు చేసినా ప్రజలకు ఎలాంటి మంచి చేయలేకపోయారని ఎక్స్ ఖాతాలో లెక్కలతో సహా సోమవారం ఆయన ఓ పోస్ట్ చేశారు. ఏడాది పాలనలో ఏపీ ఆర్థిక స్థితి.. చంద్రబాబు ప్రభుత్వం దిగజార్చటంపై వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు గారూ.. దశాబ్దాల మీ అనుభవానికి ఏమైంది?. రాజకీయానుభవంతో పాటు ముఖ్యమంత్రిగా పని చేసి పాలనను లోతుగా అర్థం చేసుకున్నానని మీరే తరచూ చెబుతుంటారు కదా. కానీ, ఆ అనుభవం ఈ ఏడాదిగా ఏం రాష్ట్రానికి ఏం ఇచ్చింది?. కేవలం ఈ ఏడాది పాలనలో మీరు చేసిన అప్పులు.. ఐదేళ్ల మా హయాంలో చేసిన అప్పుల మొత్తంలో 44 శాతంగా ఉంది. ఒకవైపు వాస్తవం ఇలా ఉంటే.. మరోవైపు ఈ ఏడాది కాలంలో అభివృద్ధి, సంక్షేమం జాడే లేదు. మీ ప్రభుత్వ ఆర్థిక నిర్వహణ సరిగ్గా లేదనే వాస్తవాలను కాగ్, మోస్పి గణాంకాలే చెబుతున్నాయని అంటూ ఒక పోస్ట్ చేశారు.

## చిరుధాన్యాలు ఆరోగ్యానికి మేలు

డా. కన్నబాబు భారతీయ చిరుధాన్యాల సంస్థ ప్రధాన శాస్త్రవేత్త






**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కృషి విజ్ఞాన కేంద్రం మామునూరు వారి ఆధ్వర్యంలో విక్షిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం వర్ధన్నపేట మండలంలోని వెంకట్రావుపెల్లి, లేబర్తి గ్రామాల్లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి భారతీయ చిరుధాన్యాల సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డా. కన్నబాబు మాట్లాడుతూ చిరుధాన్యాల ప్రాముఖ్యతను వివరించారు. చిరుధాన్య పంటలు సాగు విధానాన్ని, విత్తన మోతాదు, రకాలు, వాటి దిగుబడి తెలియజేశారు. చిరుధాన్యాల ఆరోగ్య ప్రయోజనాలను, విలువ ఆధారిత ఉత్పత్తులను, చిరుధాన్యాల ప్రాసెసింగ్ యంత్రాలపైన అవగాహన కల్పించారు. డా. నిర్మల మెట్ట వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త రైతులకు నేల, నీటి పరిరక్షణను తెలిపారు. డా. సిహెచ్. సౌమ్య వ్యవసాయ శాస్త్రవేత్త వానకలానికి అనువైన ఆరతడి పంటలను గురించి చెప్పారు. చివరిగా మట్టి నమూనా పరీక్ష విధానం, పాడి పశువుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు పైన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కార్తీక్, యంగ్ ప్రొఫెషనల్ హర్ష, రైతులు పాల్గొన్నారు.

## టీబీ ఫ్రీ జిల్లాగా మార్చడంలో ప్రతిఒక్కరు భాగస్వామ్యం కావాలి

హనుమకొండ జిల్లాలో క్షయ వ్యాధి నిర్ధారణ సర్వే (టిబి ఫ్రీ ఇండియా) ప్రారంభం

డా. కే. హిమబిందు క్షయ వ్యాధి నిర్ధారణ అధికారి

టిబి ముక్త్ భారత్ అభియాన్




**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశానుసారం జిల్లాను టిబి ఫ్రీ జిల్లాగా మార్చడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని డా.కే హిమబిందు క్షయ వ్యాధి నిర్ధారణ అధికారి టిబి ముక్త్ భారత్ అభియాన్ (టిబి ఫ్రీ ఇండియా)సర్వేను భీమారం, హాసన్ పర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లాలో క్షయ వ్యాధికి గురి అయే అవకాశం ఉన్న ప్రజలు మధుమేహ%శీ%, ధూమపానం, హెచ్ఐవి, శరీర ద్రవ్యరాశి సూచిక 18 కంటే తక్కువ(బిఎంఐ), వృద్ధులు, టిబి కాంటాక్ట్స్, ఉన్నవారికి స్క్రీనింగ్ మరియు ఎక్స్రే, ట్రూనాట్, సిబిఎన్ఎఎటి పరీక్షల ద్వారా క్షయ వ్యాధిని నిర్ధారిస్తారని ఈ సర్వే సోమవారం నుండి ఆగస్టు 30 వరకు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ భార్గవ్, భరత్, మానస, ఎన్టిఈపి స్టాప్ ఇతర టెక్నికల్ విభాగం వారు పాల్గొన్నారు.

## టిఎన్జిఓ భవన్లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



అలంకార్ జంక్షన్ టీఎన్జీవోస్ యూనియన్ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్, టిఎన్జీవోస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ పతాక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ జిల్లాలోని ఉద్యోగులందరికీ, అధికారులకు , ప్రజా ప్రతినిధులకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో టీఎన్జీవో యూనియన్ కీలకపాత్ర పోషించిందని, ఉద్యోగాలను పణంగా పెట్టి సకలజనుల సమ్మెలొ పాల్గొన్నామని, ప్రజల ఆకాంక్షలే లక్ష్యంగా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణు గోపాల్, కోశాధికారి పనికేల రాజేష్, గౌరవ అధ్యక్షులు శ్యామ్ సుందర్, కేంద్ర సంఘ నాయకులు రామునాయక్, లక్ష్మీ ప్రసాద్, జిల్లా బాధ్యులు రాజమౌళి, సురేష్, రాజేష్ ఖన్నా, ప్రసాద్, కృష్ణ, రాజు, శ్రీనివాస్, రమేష్, హమీద్, ప్రణయ్, రాజీవ్, అనూప్, సిద్దు, మహబూబ్, రఫీ, అశోక్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# జిల్లా అభివృద్ధికి అన్ని వర్గాల వారు సహకరించాలి

**పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధుల కేటాయింపు**

**తెలంగాణ ఉద్యమంలో పాత్రికేయులది కీలక పాత్ర**

**రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క**

**ములుగు జిల్లా జై భీమ్ న్యూస్**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన ఉద్యమంలో రాష్ట్రం లోని పాత్రికేయులు కీలక పాత్ర పోషించారని, సబ్బండ వర్గాల వారి ఉద్యమాన్ని గ్రహించి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ములుగు జిల్లా అభివృద్ధికి అన్ని వర్గాల వారు సహకరించాలని, ఇక్కడి పర్యాటక ప్రాంతాలకు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తామని ఆమె తెలిపారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఇవ్వని హామీలను అమలు చేస్తున్నదని, సంక్షేమ ఫలాలను అందించడానికి ఆరూలను గుర్తించడం జరుగుతున్నదని వివరించారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు విషయంలో కొన్ని ఇబ్బందులు ఏర్పడుతున్నప్పటికీ నిజమైన అర్హులకు ఇల్లు కేటాయించడం జరిగిందని, సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ఇందిరమ్మ ఇండ్లను కేటాయించిన వారి పేర్లు నమోదు కావడంతో ప్రస్తుతం నూతనంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడం లేదని, ఈ విషయం ఈనెల 5న జరగనున్న మంత్రి మండలి వర్గ సమావేశంలో చర్చించడం జరుగుతుందని, ఇండ్లు మంజూరు కానీ నిరుపేదలు ఆందోళన చెందవద్దని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులపై నిరంతరం సమావేశాలు నిర్వహించడమే కాకుండా ప్రతి మండలానికి ప్రత్యేక అధికారిని నిర్మించాలని కలెక్టర్ ను ఆదేశించారు. రానున్న మహా మేడారం జాతరను పురస్కరించుకొని ఇప్పటికే 35 కోట్ల రూపాయలతో రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని, మరో 100 కోట్ల రూపాయలతో శాశ్వత పనులను నాణ్యతతో పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఆరు కోట్ల రూపాయలతో పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయడంతో పాటు పర్యాటకులను ఆకట్టుకునే విధంగా పలు జంక్షన్ లలో సింబల్స్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఐదు కోట్ల రూపాయలతో మేడారంలోని జంపన్న వాగుపై సుందరీకరణ పనులు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో కోటిన్నర రూపాయలతో ఏటూరు నాగారం మండల కేంద్రంలో కోటి రూపాయలతో కూరగాయల మార్కెట్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలను డిగ్రీ కళాశాల వద్దకు తరలించడానికి చొరవ చూపి కాలేజీ స్థలంలో ఏర్పాటు చేయడానికి స్థల పరిశీలన చేయాలని కలెక్టర్ కు సూచించారు.

**రైతులు లైసెన్స్ కలిగిన డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలి**

**జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.**

ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభం కావడంతో జిల్లాలోని రైతులు లైసెన్సు కలిగిన విత్తన దుకాణంలోనే విత్తనాలు కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విత్తనాలు కొనుగోలు చేసే విషయంలో రైతులకు అవగాహన కల్పించడానికి వారం రోజులపాటు అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని, ప్రతి రైతు విత్తనాలు కొనుగోలు చేయగానే రసీదు తీసుకోవాలని సూచించారు. రానున్న రోజులలో విత్తనాలు అమ్మే వ్యాపారులతో సమావేశం నిర్వహించడం జరుగుతుందని, లూజుగా విత్తనాలు అమ్మకం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నకిలీ విత్తనాలు అమ్మకాలు జరగకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేశామని, దీనిపై సంబంధిత అధికారులకు ఎప్పటికప్పుడు సూచనలు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం జిల్లాలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వివిధ దశలో ఉన్నాయని, లబ్ధిదారులకు ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించడం జరుగుతుందని వివరించారు. జిల్లాలోని అర్హులందరికీ విడతల వారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని, పారదర్శకంగా ఇండ్లను కేటాయిస్తున్నామని అర్హులు ఎవరు ఆందోళన చెందవద్దని తెలిపారు. మొదటి దశలో 3 వేల 500 వందల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా ఐటీడీఏ పరిధిలో మరో 15 వందల ఇండ్లు మంజూరయ్యాయని తెలిపారు. జిల్లాలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాల్లో పాలుపంచుకుంటున్నారని అన్నారు. విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ భానోతు రవిచందర్, అదనపు కలెక్టర్ సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్, డిపిఆర్ఓ రఫిక్ పాల్గొన్నారు.




## సుబేదారి పోలీస్ స్టేషన్ లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

**జెండా ఆవిష్కరించిన ఇన్స్పెక్టర్ పి. సత్యనారాయణ రెడ్డి**




**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

నిజాం నిరంకుశ పాలనలో తెలంగాణ ప్రజలు సాయద పోరాటం, ఆనాటి భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ పోలో (పోలీస్ చర్య) ద్వారా హైద్రాబాద్ రాష్ట్రం భారత్ విలీనం కాబడినది. ఆనాటి హైదరాబాద్ రాష్ట్రంలో తెలంగాణ, మరాత్వాడా, కన్నడ ప్రాంతాలు ఉండేవి. 1956కి భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన రాష్ట్రాం పునః వ్యవస్థీకరణ చట్టం (ఫజిల్ అలీ కమిషన్ ద్వారా బలవంతంగా తెలంగాణ ప్రాంతాన్ని మద్రాస్ రాష్ట్రం నుండి విడిపోయిన ఆంధ్ర ప్రాంతంతో కలిపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని.. ఏర్పరచారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన మొదటి రోజు నుండె తెలంగాణ ప్రాంత ప్రజలపై వివక్ష మొదలైనది. ఆంధ్ర ప్రాంత వలసవాదులు, పెట్టుబడిదారులు హైద్రాబాద్ నగరాన్ని వలసవాద నగరంగా మార్చారు. తెలంగాణ ప్రాంతంలో రెండు పెద్ద నదులు ప్రవహిస్తున్న వాటిపై ఎలాంటి ఆనకట్టలు, బ్యారేజీలు నిర్మించకుండా వీటినంతా ఆంధ్ర ప్రాంతానికి తరలించారు. ఒక్క నీళ్లే కాకుండా తెలంగాణ ప్రాంత నిధులు, ఉద్యోగాలు కూడా ఉంచుకుని తెలంగాణ సమాజ సంసృతిని అవమానించారు. దీనికి తిరుగుబాటుగా 1969లో తెలంగాణ ఉద్యమం మొదలైంది. ఈ ఉద్యమంలో 369 మంది విద్యార్థులు అమరులైనారు. ఆ తర్వాత 1990 దశకంలో తెలంగాణ మలిదశ ఉద్యమం మొదలైంది. ఈ ఉద్యమంలోవిద్యార్థులు, మేదావులు, ఉద్యోగులు, ఇలా సబ్బండ వర్గాలు ఉద్యమంలో పాల్గొని. భారత పార్లమెంటులో అది ప్రవేశ పెట్టించి తెలంగాణ రాష్ట్రాన్ని 2014 సం.లో) ఎర్పరుచుకున్నాము. ఈ మలిదశ ఉద్యమంలో కూడా ఎంతోమంది అమరులైనారు. జయశంకర్, కొండా లక్ష్మణ్ బాపూజి, బియ్యాల జనార్ధన్, ఆర్. విద్యాసాగర్, కేశవరావ్ జాదవ్ లాంటి మేదావులు వారి జీవిత మంతా తెలంగాణ సమాజాన్ని మేల్కొల్పించారు. ఇలా అందరి త్యాగాల ఫలితాన ఎర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పధాన నడిపించుటకు, చేయూత నందించుటకు ప్రతి తెలంగాణ వ్యక్తి కృషి చేయాలని కోరుకుంటూజోహార్ తెలంగాణ అమర వీరులకు, జోహార్లు అన్నారు.

## వ్యవసాయ పరిశోధన కేంద్రం ద్వారా రైతులకు కంది విత్తనాలు అందజేత



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గ్రామా గ్రామాలకు రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించుటలో భాగంగా, వ్యవసాయ పరిశోధన కేంద్రం ద్వారా రైతులకు కంది విత్తనాలను (చిరుసంచులు) గౌరవనీయులైన తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ చేతులమీదుగా హనుమకొండ జిల్లా రైతులకు అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమములో జిల్లా కలెక్టర్ హనుమకొండ పి.ప్రావీణ్య ఐఏఎస్, కమీషనర్ అఫ్ పోలీస్ సన్ ప్రీత్ సింగ్, ఐపీఎస్, బి.రవీందర్ సింగ్ జిల్లా వ్యవసాయ అధికారి హనుమకొండ జిల్లా, శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొనున్నారు.

## మంచిర్యాల కలెక్టరేట్‌లో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు



**మంచిర్యాల జిల్లా జై భీమ్ న్యూస్**

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన అధికారిక కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ పాల్గొన్నారు. ఈ వేడుకలో బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్, తెలంగాణ ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల రావు, జిల్లా కలెక్టర్, డీఎఫ్ఓ, ఇతర అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ప్రయాణాన్ని గుర్తు చేసుకుంటూ, రాష్ట్రాభివృద్ధిలో అందరి భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు.

## విశ్రాంత పోలీస్ అధికారులు వ్యక్తిగత ఆరోగ్యం శ్రద్ధ దృష్టి పెట్టాలి

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**



**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**


పదవీవిరమణ అనంతరం పోలీస్ అధికారులు తమ వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ సుధీర్ఘ కాలం పని చేసి పదవీవిరమణ చేసిన పోలీస్ అధికారులను వరంగల్ పోలీస్ కమిషనర్ సోమవారం ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేసారు.పదవీ విరమణ పొందిన వారిలో డిసిపి జనార్ధన్, ఎస్.ఐలు ఆలీ మహమ్మద్, అఫ్జల్‌పాషా, రాజీరెడ్డి,పురుషోత్తం,మహేందర్ రావు, క్రిస్టా చారి,యాకూబ్ అలీ, ఏఎస్ఐ భీంరాజు, హెడ్ కానిస్టేబుల్ రమేష్,గుప్తా, కానిస్టేబుల్ కొండయ్య వున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మీ సేవలు నేటి తరం పోలీసులకు అదర్శంగా నిలుస్తుందని, నేటి ఈ ప్రశాంత వాతావరణానికి మీ సేవలే కారణమని, మీ అందించిన సేవలు మరువమని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమములో అదనపు డిసిపిలు రవి,సురేష్ కుమార్‌తో పాటు ఏసిపిలు,ఆర్.ఐలు, ఆర్.ఎస్.ఐలు పదవీ విరమణ పొందిన సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బక్రీద్ పండుగ శాంతియుతంగా జరుపుకోవడానికి సూచనలు చేసిన ఏసీపీ

**బక్రీద్ పండుగకు సంబంధించి హిందువులు, ముస్లింలు క్రిస్టియన్లను ఉద్దేశించి శాంతి కమిటీకి హనుమకొండ ఏసీపీ పి. నరసింహారావు సూచన.**

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

శాంతి కమిటీ సభ్యులకు సూచనలు చేసిన హన్మకొండ ఏసీపీ. ఈ నెల ఏడవ తేదీన బక్రీద్ పండుగ సమీపిస్తున్న వేళ శాంతియుతంగా మరియు సామరస్యపూర్వకంగా ఉండేలా చూసుకోవడం చాలా అవసరం. మత సామరస్యాన్ని కాపాడుకోండి. వేడుకలు సమాజం యొక్క మనోభావాలను దెబ్బతీయకుండా చూసుకోవాలని, హిందువులు, ముస్లింలు, క్రైస్తవుల మధ్య పరస్పర గౌరవం, అవగాహనను ప్రోత్సహించండి. పబ్లిక్ లో లా అండ్ ఆర్డర్‌ను నిర్వహించండి, ఏదైనా ఊరేగింపు లేదా సమావేశాలు వికృతంగా మారకుండా నిరోధించండి. వేడుకలు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించకుండా లేదా ప్రజలకు అసౌకర్యం కలిగించకుండా చూసుకోవాలి. భద్రత పరంగా వేడుకల సమయంలో పోలీసు సిబ్బందిని మోహరించడం, సీసీటీవీ కెమెరాల ఏర్పాటు చేసుకోవడం చేయనుకోవాలని హనుమకొండ ఏసీపీ పి. నరసింహారావు తెలిపారు.



## పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు





**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ముఖ్య అతిధిగా హాజరయి కమిషనరేట్ కార్యాలయ అవరణలో జాతీయ జెండా ఆవిష్కరించి జాతీయ గీతాన్ని అలపించారు. అనంతరం పోలీస్ కమిషనర్ కమిషనర్ చేతుల మీదుగా చిన్నారులతో పాటు పోలీస్ సిబ్బందికి మిఠాయిలను అందజేసి రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమములో సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా, అదనపు డిసిపిలు సురేష్‌కుమార్,రవి, ప్రభాకర్ రావుతో పాటు ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐలు ఇతర విభాగాలకు చెందిన పోలీస్ మరియు పరిపాలన సిబ్బంది పాల్గొన్నారు.



## ఆచార్య ఎస్. నరసింహ చారి యూనివర్సిటీ పిజి కళాశాల నూతన ప్రిన్సిపాల్

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



కాకతీయ విశ్వవిద్యాలయ సుబేదారి, పి.జి.కళాశాల నూతన ప్రిన్సిపాల్ గా కామర్స్ విభాగ ఆచార్యులు ఆచార్య ఎస్. నరసింహ చారిని వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు ఒక సంవత్సర కాలానికి నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఉత్తర్వులు జారీచేసారు, ఆచార్య నరసింహ చారి ప్రస్తుత ప్రిన్సిపాల్ ఆచార్య పి. వరలక్ష్మి నుంచి బాధ్యతలు స్వీకరిస్తారు, గతం ఆచార్య చారి అడ్మిషన్ ల సెల్ డైరెక్టర్ గా, ఇంటర్నల్ క్వాలిటీ అస్యూరేన్సు సెల్ సంచాలకులుగా, పరిక్షల విభాగ నియంత్రణ అధికారిగా పని చేసారు, పలువురు బోధనా, బోధంతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆచార్య నరసింహ చారిని అబినందించారు.

# గ్లోబల్ యూత్ సమ్మెట్టుకు ఎంపికైన వి.కృతిక ప్రియా చందన్



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

యూసెట్ డబ్ల్యూ,కేయూలో బీటెక్ మూడో విద్యా సంవత్సరం చదువుతున్న వి కృతిక ప్రియా చందన్ జూన్ 5, 6 తేదీలలో కర్ణాటకలోని మంగుళూరులో జరుగుతున్న గ్లోబల్ యూత్ సమ్మెట్టుకు ఎంపికైన సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ వైస్ చాన్సులర్ గౌరవ డాక్టర్ కే. ప్రతాపరెడ్డి, యూసెట్ డబ్ల్యూ, కేయూ ప్రిన్సిపల్ డాక్టర్ బిక్షాలు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఈసం నారాయణలు కృతికను అభినందిస్తూ, శుభాకాంక్షలు తెలియజేశారు.

# కేయూలో పలువురు రిజిస్ట్రార్ ల బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం పలువురు సహాయ రిజిస్ట్రార్ లను బదిలీ చేస్తూ  ఉత్తర్వులు జారీచేసారు. వీరిలో పి. శ్రీధర్ ను యూనివర్సిటీ కాలేజీ నుంచి బదిలీ చేస్తూ అడ్మినిస్ట్రేషన్ టీచింగ్ అండ్  నాన్ టీచింగ్ కు, సిహెచ్ ప్రణయ కుమార్ ను అడ్మినిస్ట్రేషన్ టీచింగ్ అండ్  నాన్ టీచింగ్ సెక్షన్ నుంచి కాలేజీ డెవలప్మెంట్ కౌన్సిల్ డీన్ కార్యాలయనికి, ఆర్ శ్రీలత దేవి ని పరిక్షల విభాగం నుంచి అకౌంట్స్ బ్రాంచ్ కు, కే. శ్రీలత ను అకౌంట్స్ బ్రాంచ్ నుంచి యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్సు కాలేజీ కి, బి.నేతాజీ ని పరీక్షల విభాగానికి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారి చేసారు.

# గన్పార్క్ వద్ద సిఎం రేవంత్ నివాళి

**ముఖ్య అతిథిగా జపాన్ కితాక్యూషూ సిటీ మేయర్ కజుహిసా టకేచీ**

**హైదరాబాద్,జూన్2(జై భీమ్ న్యూస్):**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా గన్ పార్క్ లో అమరవీరుల స్థూపం దగ్గర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. అవతరణదినోత్సవానికి వెళ్లే ముందు ఆయన నేరుగా గన్పార్క్ వెళ్లి స్థూపం వద్ద పుష్పగుచ్చం ఉంచి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మాజీ ఎంపి అంజన్ కుమార్ యాదవ్, సిపిఐ నేత నారాయణ తదితరులు పాల్గొన్నారు. పరేడ్ గ్రౌండ్ లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు జపాన్ లోని  కితాక్యూషూ సిటీ మేయర్ కజుహిసా టకేచీ, ఉన్నతాధికారులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.  ఉత్తమ ప్రతిభ కనబర్చిన 19 మంది పోలీసు అధికారులకు మెడల్ ఫర్ గ్యాలెంట్రీ-, 11 మంది కి మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్ అవార్డులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందించారు. బహు భాషా సాహితీ వేత్త నలిమెల భాస్కర్ కు కాళోజీ పురస్కారం అందించారు.

# తెలంగాణ..కోటి రతనాల వీణ

**శుభాకాంక్షలు తెలిపిన పవన్ కళ్యాణ్**

**అమరావతి,జూన్2(జై భీమ్ న్యూస్):**

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆ రాష్ట్ర ప్రజలకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు 'ఎక్స్'లో ఆయన పోస్ట్ చేశారు. తనలో ఉద్యమ స్ఫూర్తిని నింపిన నేల తెలంగాణ అని పేర్కొన్నారు. జనసేన పార్టీకి జన్మనిచ్చిన నేల.. నాకు పునర్జన్మను ఇచ్చిన నేల.. నాలో ఉద్యమ స్ఫూర్తిని నింపిన నేల.. నా తెలంగాణ కోటి రతనాల వీణ అంటూ దాశరథి కృష్ణమాచార్య కీర్తించిన నేల నా తెలంగాణ అన్నారు. మూడున్నర కోట్ల ప్రజల ఆశలు, ఆకాంక్షలతో పాటు- దశాబ్దాల పోరాటాలకు ప్రతిరూపంగా విద్యార్థులు, యువత బలిదానాలతో ఏర్పడిన రాష్ట్రం తెలంగాణ. రాష్ట్రం ఏర్పడి 11 సంవత్సరాలు పూర్తి చేసుకుని 12వ వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకెళ్లాలని, ప్రజల ఆకాంక్షలు నెరవేరాలని కోరుకుంటున్నానని పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు.

# తెలంగాణ ఆకాంక్షల మేరకు పాలన

**ఖమ్మం అవతరణోత్సవాల్లో భట్టి**

**ఖమ్మం,జూన్2(జై భీమ్ న్యూస్):**

తెలంగాణను దేశంలోనే సుసంపన్నంగా నిలిపేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. పదేళ్ల విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నామని అన్నారు. తెలంగాణ ఆకాంక్షలకు అనగుణంగా కార్యక్రమాలను తీసుకుని వెళుతున్నామని చెప్పారు. ఎందరో అమరవీరుల త్యాగాలతో ఏర్పడిన తెలంగాణపై దేశంలోని అన్ని రాష్ట్రాలచూపు ఉండేలా చేశామని చెప్పారు. ఖమ్మంలో నిర్వహించిన రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో భట్టి విక్రమార్క మాట్లాడారు.  తెలంగాణ ఆవిర్భవించి నేటితో 11 ఏళ్లు పూర్తయింది. రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు నివాళులర్పిస్తున్నాను. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మాటలను స్ఫూర్తిగా తీసుకుని యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను తీసుకొచ్చాం. కులమతాలకు అతీతంగా విద్యను అందిస్తున్నాం. మధిర నియోజకవర్గం బోనకల్ మండలాన్ని రెండో పైలట్ మండలంగా తీసుకున్నాం. రెవెన్యూ శాఖను పటిష్ఠం చేసేందుకు ప్రతి గ్రామానికి పరిపాలనాధికారిని నియమిస్తున్నాం. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఆడబిడ్డల ప్రయాణ ఖర్చుల గురించి ఆలోచించి ఉచిత బస్సు సౌకర్యం కల్పించాం. గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం. రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్లను కేటాయించాం. ప్రస్తుత యాసంగికి బోనస్ చెల్లించనున్నాం. బాలిక పుట్టడం అదృష్టంగా భావించాలని 'మా పాప.. మా ఇంటి మణిదీపం' అనే కార్యక్రమాన్ని చేపట్టాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థుల పోటీ- పరీక్షలకు ఉచిత శిక్షణ అందిస్తున్నాం. ఖమ్మం నగరం చుట్టూ జాతీయ రహదారులు రానున్నాయి. రింగ్ రోడ్డుకు చర్యలు చేపట్టాం. మున్నేరు నదిపై తీగల వంతెన నిర్మాణం చేపడుతున్నాం' అని భట్టివిక్రమార్క వివరించారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరగా ఇండ్లు నిర్మించుకోవాలి







**అర్హులకు అంచెలంచెలుగా ఇందిరమ్మ ఇండ్లు**

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

**పరకాలలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఇతర అధికారులు**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

నిరుపేదలకు సొంత నివాసాలను కల్పించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు పథకాన్ని తీసుకువచ్చిందని, ఈ పథకం కింద ఎంపికైన అర్హులైన లబ్ధిదారులు  ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని  పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో పరకాల నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పండుగ వాతావరణం లో జరుగుతున్నాయ న్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలను స్మరించుకుంటూ అవతరణ వేడుకలు నిర్వహించుకుంటున్నా మని పేర్కొన్నారు. 1969లో జరిగిన తెలంగాణ ఉద్యమంలో 360 మంది అమరులయ్యారని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు ఆనాడు కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం, సోనియాగాంధీ, ప్రధాని మన్మోహన్ సింగ్ తెలంగాణ రాష్ట్రం ఇచ్చారని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం నీళ్లు, నిధులు,  నియామకాల కోసం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించి అమలు చేస్తున్నారని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. రైతులకు రైతు భరోసా అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. రైతుల 21 వేల కోట్లను రుణమాఫీ చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో దేశం విస్తుపోతుందన్నారు. సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంతో  పేదల కుటుంబాల్లో సంతోషం నెలకొందన్నారు. రాష్ట్రంలో పదేళ్ల తర్వాత రేషన్ కార్డులను ఇస్తున్నామని. వృద్ధాప్య పింఛన్లు కూడా త్వరలో ప్రారంభించుకోబోతున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు 3500 నియోజకవర్గానికి వస్తున్నాయని పేర్కొన్నారు. అర్హులందరికీ అంచెలంచలుగా ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామన్నారు. ఐదేళ్లలో ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లను లబ్జిదారులు ప్రభుత్వ నిబంధనలు మేరకు ఇండ్లు నిర్మించుకోవాలన్నారు. ఇండ్ల నిర్మాణం కోసం లబ్ధిదారులు అప్పులు చేసుకోవద్దని, అప్పులతో ఇబ్బందులు పడొద్దన్నారు. నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన లబ్ధిదారులకు 1800 ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన మంజూరు పత్రాలను అందజేస్తున్నట్లు తెలిపారు. మంజూరు పత్రాలు అందుకున్న ఇందిరమ్మ ఇండ్లు పథకం లబ్ధిదారులు 15 రోజుల్లో ఇండ్ల నిర్మాణానికి ముగ్గులు పోసుకొని పనులు ప్రారంభించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం మండల సమైక్యాల ద్వారా లక్ష రూపాయల అప్పు గా తీసుకువచ్చునని అన్నారు. ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకం లబ్ధిదారులు ఎంత త్వరగా ఇల్లు నిర్మాణం  పూర్తి చేసుకుంటే అంత లాభం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పథకాలను పొందడానికి ఎవరికి ఒక రూపాయి కూడా ఇవ్వనవసరం లేదని, ఎవరైనా డబ్బులు అడిగినా తనకు సమాచారం ఇవ్వాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ....  67 వేల ప్రభుత్వ ఉద్యోగాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తూ ప్రభుత్వ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నప్పటికీ  ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. దేశానికి దిక్సూచి లాగా తెలంగాణ రాష్ట్రం నిలిచే విధంగా ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని తెలిపారు. 75 నియోజకవర్గాలకు ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్ లను ముఖ్యమంత్రి తీసుకువస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణను అభివృద్ధి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గంలోనే పరకాల నియోజకవర్గ ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి కూడా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. మహిళా సంక్షేమం కోసం పనిచేస్తున్న ప్రభుత్వం తమదన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంచి పథకాలు రానున్నాయని అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ....  పరకాల నియోజకవర్గంలోని ఆరు మండలాలకు సంబంధించిన ఇందిరమ్మ ఇండ్లు పథకం లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ పథకాల పట్ల అవగాహన కల్పించేందుకు స్టాల్స్, ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం బాగుందన్నారు. ప్రతి నియోజకవర్గంలో 3500 మొదటి విడతలో మంజూరు అయ్యాయని, ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాల్ని త్వరగా ప్రారంభించి నిర్మాణం పూర్తయ్యేలా చూసుకోవాలన్నారు. ఇండ్ల నిర్మాణం, ఎంత విస్తీర్ణంలో నిర్మించాలనే వివరాలు పంచాయతీ కార్యదర్శుల వద్ద ఉన్నాయని, అధికారుల సాయం తీసుకుని త్వరలో ముగ్గులు పోసుకొని పనులు ప్రారంభించాలన్నారు. ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించినట్లయితే దశలవారీగా లబ్ధిదారుల ఖాతాలకు డబ్బులు జమ చేస్తామన్నారు. ప్రభుత్వం తరఫునుండి ఉచితంగా ఇసుకను అందిస్తున్నట్లు తెలిపారు. ట్రాన్స్పోర్ట్ చార్జీలను లబ్ధిదారులు చెల్లించాల్సి ఉంటుందన్నారు.  భూభారతి చట్టానికి సంబంధించి నడికొండ మండలం పైలెట్ మండలంగా ఎంపికైందని, ఆ మండలంలో దరఖాస్తులను స్వీకరించి భూ సమస్యల పరిష్కారానికి విచారణ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. మంగళవారం నుండి గ్రామాలలో నిర్వహించే రెవెన్యూ సదస్సులలో భూ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులను అందజేయాలన్నారు. మహిళలకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ను దామెరలో ఏర్పాటు చేసుకుంటున్నట్లు తెలిపారు. అదేవిధంగా మహిళా డెయిరీ ఏర్పాటు కాబోతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పరకాల నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులకు ఎమ్మెల్యే, ఎంపీ, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా  మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని 1841మహిళా సంఘాల సభ్యులకు రూ. 5.16కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కును, 1511 మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు సంబంధించిన రూ. 153 కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కును  ఎమ్మెల్యే,ఎంపీ, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన ఇందిరమ్మ ఇండ్లు పథకం లబ్ధిదారులు మంజూరు పత్రాలను అందుకొని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కుడా ఛైర్మెన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి అడిషనల్ కలెక్టర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, పరకాల ఆర్డిఓ డాక్టర్ నారాయణ, తహసీల్దారులు,  ఎంపీడీవోలు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పర్యావరణం పరంగా కొల్లేరు కీలకం

**కాంటూరు పరిధి వల్ల 3 లక్షల మందికి సమస్యలు**

**మానవీయ కోణంలో కొల్లేరు సమస్యల పరిష్కారం**


**ఉప్పటేరులో ఆక్రమణలు తొలగించాల్సి ఉంది**

**పర్యావరణంతోపాటు- ప్రజలకూ న్యాయం జరిగేలా కార్యాచరణ**

**కొల్లేరుపై సమీక్షలో సిఎం చంద్రబాబు నాయుడు**

**అమరావతి,జూన్2(జై భీమ్ న్యూస్):**

పర్యావరణం పరంగా కీలకమైన కొల్లేరు సరస్సును తప్పక రక్షించుకోవాలని సీఎం చంద్రబాబు అన్నారు. కొల్లేరు వాసుల సమస్యలను మానవీయ కోణంలో పరిష్కరించాల్సి ఉందన్నారు. కొల్లేరుపై కేంద్ర సంస్థల ఆదేశాలు, పర్యావరణం, కాంటూరు అంశాలపై సోమవారం సీఎం సమీక్ష నిర్వహించారు. కాంటూరు పరిధి వల్ల 3 లక్షల మంది ప్రజలు సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. కొల్లేరు కాలుష్యం కాకుండా డ్రైన్ వాటర్‌కు ట్రీట్‌మెంట్ జరగాలన్నారు. కొల్లేరు నీటిని సముద్రంలోకి తీసుకెళ్లే ఉప్పుటేరులో ఆక్రమణలు తొలగించాల్సి ఉందన్నారు. కొల్లేరు పరిధిలో 20 వేల ఎకరాల జిరాయితీ, డీ పట్టా భూములు ఉన్నాయి. కాంటూరు సమస్య ఉన్నందున ముందుగా వీరికి న్యాయం జరిగేలా చూడాలి. రాష్ట్ర ప్రతిపాదనలను సీఈసీ, సుప్రీంకోర్టు ముందుంచి వారిని ఒప్పించాలి. పర్యావరణంతోపాటు- ప్రజలకూ న్యాయం జరిగేలా కార్యాచరణ ప్రారంభించాలి.  కొల్లేరుపై కోర్టు తీర్పులు, నిబంధనలు, కేంద్ర సంస్థల ఆదేశాలు, స్థానిక పరిస్థితులు, పర్యావరణ, కాంటూరు అంశాలపై సీఎం చంద్రబాబు సచివాలయంలో సోమవారం సమీక్షించారు. కొల్లేరు పరిధిలో మూడు లక్షల మంది ప్రజలు ఉన్నారు... కొల్లేరు కాంటూరు పరిధి అంశంలో చాలా కాలంగా వీరు సమస్యలు ఎదుర్కొంటున్నారు. వీరి సమస్య పరిష్కారం కోసం 2014 నుంచి 2019 మధ్య నాటి తెలుగుదేశం ప్రభుత్వం చాలా ప్రయత్నాలు చేసింది. ఇందులో భాగంగా 2018లో నేషనల్ వైల్డ్ లైఫ్ బోర్డు 20 వేల ఎకరాల జరాయితీ, డీ పట్టా భూములను కొల్లేరు పరిధి నుంచి మినహాయించి కొత్త సరిహద్దులను నిర్ధారించాలని చెప్పింది. ఈ మేరకు సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీకి సిఫారసు కూడా చేసింది. అయితే దీనిపై కొందరు అభ్యంతరాలు చెప్పడంతో రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయాన్ని కోరింది. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఈ సమస్య పరిష్కారానికి ఎటు-వంటి ప్రయత్నమూ చేయలేదు. కొల్లేరు సమస్య పరిష్కారంపై పట్టు-దలగా ఉన్న కూటమి ప్రభుత్వం దీనిపై దృష్టిపెట్టింది. ఇందులో భాగంగా సీఎం చంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, ఆ ప్రాంతం ఎమ్మెల్యేలతో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ...'కొల్లేరు కాలుష్య కాసారం కాకుండా చూడాలి. కొల్లేరులోకి వెళ్తున్న డ్రైన్ వాటర్‌కు ట్రీట్‌మెంట్ జరగాలి. విచ్చల విడిగా డ్రైన్లు వదిలేసి కొల్లేరును కాలుష్యమయం చేసే పక్రియకు బ్రేక్ పడాలి. డ్రైన్‌లో పూడికలు తొలగించాలి....నీరు సులువుగా వెళ్లే అవకాశం కల్పించాలి. కొల్లేరు నుంచి నీటిని సముద్రంలోకి తీసుకువెళ్లే ఉప్పుటేరు అక్రమణలను తొలగించాలి. ఉప్పుటేరు పూడిక తీసి, ఆక్రమణలు తొలగించి నీరు సముద్రంలోకి వెళ్లేలా చేయాలి. అవుట్ లెట్లు- పూర్తిగా క్లియర్ చేయాలి. ఈ పనులకు అవసరమైన అంచనాలు రూపొందించి పనులు ప్రారంభించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. కొల్లేరు రైతుల సమస్యలపై మాట్లాడుతూ.... 'కొల్లేరు పరిధిలో 20 వేల ఎకరాల జిరాయితీ, డీ పట్టా భూములు ఉన్నాయి. కాంటూరు సమస్య నేపథ్యంలో ముందుగా వీరికి న్యాయం జరిగేలా చూడాలి. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను సీఈసీని, సుప్రీంకోర్టు ముందు ఉంచి వారిని ఒప్పించాలి. పక్షులు, పర్యావరణంతో పాటు- ప్రజలకు కూడా న్యాయం జరిగేలా కార్యాచరణ ప్రారంభించాలని సీఎం చంద్రబాబు అన్నారు. సమీక్షకు చీఫ్ సెక్రటరీ విజయానంద్‌తో పాటు- అధికారులు, డిప్యూటీ- స్పీకర్ రఘురామకృష్ణరాజు, ఎమ్మెల్యేలు కామినేని శ్రీనివాస్, ధర్మరాజు, చింతమనేని ప్రభాకర్ హాజరయ్యారు.



# 2047 నాటికి 3 ట్రిలియన్ ఎకానమీ లక్ష్యం








**తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి అడుగులు**
**పదేళ్లలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం**
**ఆర్థికంగా పూర్తిగా దెబ్బతిన్న వ్యవస్థలు**
**ఒక్కో వ్యవస్థను చక్కదిద్దుతూ వస్తున్నాం**
**రాష్ట్రాన్ని గాడిన పెట్టడం నల్లేరుపై నడక కాదని తెలుసు.**
**దశాబ్దాల పోరాటంతో తెలంగాణ సాధించుకున్నాం**
**కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేసే లక్ష్యం**
**హామీ ఇచ్చిన మేరకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం**
**60వేలకు పైగా ఉద్యోగ ఖాళీల భర్తీ**
**భూమాతతో ధరణి బాధలను దూరం చేశాం**
**సంక్షేమ పథకాల్లో సన్నబియ్యం పంపిణీ**
**వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా స్పోర్ట్స్ యూనివర్సిటీ**
**తెలంగాణ అవతరణ దినోత్సవంలో సిఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్,జూన్2(జై భీమ్ న్యూస్):**

తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి అడుగులు వేస్తున్నామని, ప్రపంచంలోనే తెలంగాణను అగ్రభాగాన నిలబెట్టే ప్రయత్నంలో ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలని సిఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. కట్టుబానిసత్వాన్ని, వెట్టిచాకిరీని తెలంగాణ సమాజం సహించదు. అందుకే ప్రజా ప్రభుత్వంలో ప్రజల ఆలోచనలే మా ఆచరణగా ముందుకు వెళ్తున్నాం అన్నారు. గత పదేళ్లలో నిర్వీర్యమైన వ్యవస్థలను ఒక్కొక్కటిగా చక్కదిద్దుతున్నామని వెల్లడించారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే తమ అజెండా అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తాము బాధ్యతలు చేపట్టేనాటికి ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని చెప్పారు. పదేళ్లపాటు నిర్లక్ష్యానికి గురైన వ్యవస్థలను చక్కదిద్దుతున్నామన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో సీఎం పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆ తర్వాత పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల సందర్భంగా ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రావతరణ వేడుకల శుభాకాంక్షలు తెలిపారు. దశాబ్దాల పోరాటంతో తెలంగాణను సాధించుకున్నామని ఉద్ఘాటించారు. ఆవిర్భావ వేడుకల్లో ముఖ్యఅతిథిగా జపాన్‌లోని కితాక్యూషూ సిటీ మేయర్ టేకుచి పాల్గొన్నారు. దేశాన్ని 30 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దడం లో తెలంగాణను అగ్రభాగాన నిలిపేందుకు ప్రయత్నం చేస్తున్నాం. అందుకే తెలంగాణ రైజింగ్-2047 భవిష్యత్ ప్రణాళికను సిద్ధం చేసుకుంటున్నాం. వచ్చే పదేళ్లలో తెలంగాణను 1 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిద్దాలని నిర్ణయించాం. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ ఎకానమీగా మార్చే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం. తెలంగాణ రైజింగ్ మనల్ని నడిపించే మంత్రం. 2047నాటికి దేశంలోనే కాదు, ప్రపంచంలోనే తెలంగాణను నెంబర్ వన్‌గా నిలిపే దిశగా ప్రజా ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. పారదర్శక పరిపాలనతో తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రజా ప్రభుత్వానికి మీరంతా అండగా ఉంటారని ఆశిస్తున్నానని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. సకల జనుల ఆకాంక్షలు నెరవేరిన రోజు తెలంగాణ ఆవిర్భావమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. తెలంగాణ రాష్ట్రాన్ని పునర్నిర్మించే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. రాష్ట్రం వచ్చి పదేళ్లయినా ఆకాంక్షలు నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల ఆధిపత్యాన్ని తిరస్కరించి.. ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తాము అధికారం చేపట్టే నాటికి వ్యవస్థలు అస్తవ్యస్తంగా ఉన్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. నేడు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం.. విద్యార్థులు,యువకులు, ఉద్యోగులు, మహిళలు, మేధావులు, కవులు, కళాకారులు, సకలజనులు ఉద్యమించి ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చుకున్న రోజు... ఇది మనందరం గర్వించదగిన రోజు. ఈ సందర్భంగా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నా... ఈ రోజు రాష్ట్ర ప్రజల కలను నిజం చేసిన శ్రీమతి సోనియా గాంధీగారికి కృతజ్ఞతలు తెలుపుకుంటూ తెలంగాణ అమర వీరులకు ఘన నివాళులు అర్పిస్తున్నా..స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం దశాబ్దాలుగా పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నం. రాష్ట్రం ఏర్పడి పదేళ్లు గడిచినా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. అందుకే పదేళ్ల ఆధిపత్యాన్ని తిరస్కరించి ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు- చేసుకున్నారు. డిసెంబర్ 7, 2023న మేం బాధ్యతలు స్వీకరించిన క్షణం నుంచి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే ప్రయత్నం మొదలు పెట్టాం. మేం బాధ్యతలు చేపట్టే నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తమైంది. వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయి. జరిగిన తప్పిదాలను సరిదిద్ది రాష్ట్రాన్ని గాడిన పెట్టాల్సిన బాధ్యత మాపై ఉంది. ఇది నల్లేరుపై నడక కాదని మాకు తెలుసు. అయినా ప్రజల ఆకాంక్షలనే ప్రజా ప్రభుత్వ ఎజెండాగా తెలంగాణ పునర్నిర్మాణం దిశగా ప్రయత్నిస్తూ ముందుకు కదిలాం అని వివరించారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దటమే తమ ప్రభుత్వం లక్ష్యమని వ్యాఖ్యానించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని ఉద్ఘాటించారు. ఆడబిడ్డలకే ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తున్నామని స్పష్టం చేశారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నామని గుర్తుచేశారు. ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ నెంబర్ వన్‌గా ఉందని వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వంలో రైతులకు ఉపయోగపడేలా భూభారతి చట్టాన్ని తీసుకొచ్చామని చెప్పారు. ధరణి కొందరికి చుట్టమైతే.. భూభారతి ప్రజలకు రక్షణ చట్టమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.పాఠశాలల్లో మౌళిక సదుపాయాలను కల్పించే పనులను అమ్మ ఆదర్శ కమిటీలకు అప్పగించాం. దేశంలో అదానీ, అంబానీలతో పోటీ పడేలా మహిళా స్వయం సహాయక సంఘాలతో సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయించాం. పెట్రోల్ బంకులు, పాఠశాలల నిర్వహణ, యూనిఫాంల కుట్టుపనితో పాటు- మహిళా శక్తి క్యాంటీ-న్లను నిర్వహించేలా మహిళలను ప్రోత్సహిస్తున్నాం. తాము తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించేందుకు అంతర్జాతీయ మార్కెట్‌లో మహిళా సంఘాలు పోటీ పడేలా హైటెక్ సిటీ- పక్కన శిల్పారామంలో 100 ఇందిరా మహిళా శక్తి స్టాళ్లను ఏర్పాటు చేశామని అన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడమే కాదు, ఆ బస్సులకు వారిని యజమానులుగా మార్చే కార్యక్రమాలను చేపట్టాం. మహిళా సంఘాల ద్వారా 600 బస్సలు కొనుగోలు చేయించి.. ఆర్టీసీకి అద్దెకు ఇచ్చే ఆలోచన చేశాం. ఇప్పటికే 150 బస్సులను వారికి అందజేసి రాష్ట్ర ఆర్థిక నిర్మాణంలో మహిళలను భాగస్వాములను చేస్తున్నాం. మహాలక్ష్మి పథకం ద్వారా రూ.500లకే వంట గ్యాస్ సిలిండర్,200యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు అందిస్తున్నాం. నిర్లక్ష్యానికి గురైన యూనివర్శిటీ లకు వీసీలను నియమించాం. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేసి పోటీ పరీక్షలు నిర్వహిస్తు న్నాం. విద్యా కమిషన్, వ్యవసాయ కమిషన్ ఏర్పాటు- చేసుకున్నాం. సమాచార కమిషనర్లను, లోకాయుక్త, ఐఈ సభ్యులను నియమించుకుని, వ్యవస్థలు స్వతంత్రంగా పనిచేసేలా చర్యలు తీసుకున్నాం. తెలంగాణ సమాజానికి పునాది మహిళలే. అందుకే కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలనే ఉక్కు సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తుంది. మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇందిరా మహిళా శక్తి మిషన్ పాలసీని ఆవిష్కరించుకున్నాం. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో తొలి ఏడాదిలోనే రూ.21వేల కోట్లు సున్నా వడ్డీ రుణాలను పంపిణీ చేశామని తెలిపారు. రాష్ట్రంలో స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు క్యూ ఆర్ కోడ్‌తో కూడిన ప్రత్యేక కార్డులు అందజేయాలని నిర్ణయించాం. వారికి ప్రతీ సంవత్సరం ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి హెల్త్ ప్రొఫైల్ వివరాలతో పాటు- పూర్తి వివరాలను ఆ కార్డులో పొందుపరుస్తాం. రాష్ట్రంలో మహిళలు మహాలక్ష్మిలా మారి సగర్వంగా నిలబడాలన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్రానికి రైతే వెన్నెముక. అందుకే రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోంది. ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తులను చేశాం. కేవలం ఎనిమిది నెలల్లో 25లక్షల, 35వేల,964 మంది రైతులకు రూ.20,617 కోట్లు-రుణమాఫీ చేసి అన్నదాతల రుణం తీర్చుకున్నాం. రూ.15,333 కోట్లతో రైతులకు 24గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. రైతు భరోసా పథకం కింద రైతులకు పెట్టు-బడి సాయాన్ని ఎకరాకు రూ.12వేలకు పెంచాం. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంతో భూమి లేని వ్యవసాయ కూలీల కుటు-ంబానికి ఏడాదికి రూ.12వేలు అందిస్తున్నాం. వరి ధాన్యానికి మద్దతు ధరతో పాటు- సన్నవడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నాం. దీనివల్ల రైతులకు అదనపు ఆదాయం లభించడమే కాకుండా రాష్ట్రంలో సన్నధాన్యం దిగుబడి భారీగా పెరిగింది. దీంతో 275 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తితో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిచింది. పెరిగిన ధాన్యం ఉత్పత్తికి తగినట్టుగా రాష్ట్రవ్యాప్తంగా 8వేలకు పైగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు-చేశాం. రైతులు పండించిన ప్రతీ గింజను ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులు దళారుల బారిన పడకుండా చూస్తున్నాం. భూ వివాదాలు లేని తెలంగాణ లక్ష్యంగా భూ భారతి-2025 చట్టాన్ని తీసుకువచ్చాం. భూహక్కుల రికార్డులు పక్కాగా నిర్వహించి, భూ యజమానులకు భరోసా కల్పిస్తున్నాం. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్నాం అన్నారు. యువతే మన భవిష్యత్తు... అందుకే ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన16 నెలల్లోనే 60వేలకు పైగా ఉద్యోగ ఖాళీలను భర్తీ చేసి, నియామక పత్రాలను అందించాం. డీఎస్సీ ప్రకటించి 10వేల మందికి పైగా ఉపాధ్యాయులను నియమించాం. అంతర్జాతీయ పెట్టు-బడులు రావడంతో ప్రైవేట్ రంగంలో లక్ష మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాం. వైద్యరంగంలో, పోలీస్, నీటిపారుదల, సింగరేణి కాలరీస్, ఇలా వివిధ రంగాల్లో ఖాళీలను భర్తీ చేస్తూ నిరుద్యోగులకు భరోసా కల్పిస్తున్నాం. సివిల్స్ పరీక్షలకు సిద్ధమవుతున్న వారికి ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఒక్కొక్కరికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నాం. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీని ఏర్పాటు- చేసి యువతకు నైపుణ్య శిక్షణ ఇస్తున్నాం. వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయబోతున్నాం. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్య, వైద్య రంగాల్లో ప్రక్షాళనకు విప్లవాత్మక చర్యలు తీసుకున్నాం. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే ఉందని మేం విశ్వసించాం. ప్రైవేటు విద్యాసంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్య ప్రమాణాలు పెంచేందుకు విద్యా కమిషన్‌ను నియమించాం. మెరుగైన విద్య వ్యవస్థ ఏర్పాటుకు సమగ్ర విధానాన్ని రూపొందించాలని కమిషన్‌ను ఆదేశించాం. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ప్రీ స్కూల్ విధానం తీసుకువచ్చే ఆలోచన చేస్తున్నాం. ప్రభుత్వ గురుకులాలు, హాస్టల్స్‌లో మెస్ చార్జీల సమస్యను పరిష్కరించాం. గతంలో ఎప్పుడూ లేని విధంగా డైట్ చార్జీలను 40శాతం, కాస్మోటిక్ చార్జీలను 200 శాతం పెంచాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులంతా ఒకే ప్రాంగణంలో చదువుకునేలా యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం. తొలి దశలో రూ.11,600 కోట్లతో 58 యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం చేపట్టాం అని వివరించారు. రాష్ట్రంలోని ఆస్పత్రుల్లో మౌళిక సదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటు-న్నాం. వందేళ్లకు పైగా చరిత్ర కలిగిన ఉస్మానియా ఆస్పత్రికి పూర్వ వైభవం తీసుకు వచ్చే ప్రయత్నం చేస్తున్నాం. ఇందుకోసం 30 ఎకరాల్లో రూ.2,700 కోట్లతో కొత్త ఉస్మానియా ఆస్పత్రి భవనాలను నిర్మిస్తున్నాం. ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నాం. రిజర్వేషన్లు పెంచి బలహీన వర్గాల వారికి అండగా నిలవాలన్నదే ప్రజా ప్రభుత్వ విధానం. బీసీలకు స్థానిక సంస్థల్లో, విద్య, ఉద్యోగాల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు చర్యలు తీసుకున్నాం. కులగణన ద్వారా దేశానికే తెలంగాణను ఆదర్శంగా నిలిపాం. శాస్త్రీయంగా కులగణన నిర్వహించింది. బీసీల లెక్క 50.36 శాతంగా తేల్చాం. దానికి అనుగుణంగా బీసీల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచే నిర్ణయం తీసుకున్నాం. శాసనసభ, శాసన మండలిలో బిల్లులు ప్రవేశపెట్టి ఆమోదించుకున్నాం. తెలంగాణ బాటలోనే కేంద్ర ప్రభుత్వం జనగణనలో కులగణన చేపట్టేందుకు సిద్ధమైంది. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ ఉపకులాల వర్గీకరణపై మా ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టు-కుంది. ఎస్సీ ఉప కులాను మూడు గ్రూపులుగా విభజించి చట్టబద్ధత కల్పించాం. ప్రతీ సంవత్సరం ఫిబ్రవరి 4 వ తేదీని తెలంగాణ సోషల్ జస్టిస్ డేగా జరపాలని నిర్ణయించాం అని అన్నారు. సంక్షేమ పథకాలను పటిష్టంగా అమలు చేసి పేదలకు ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తోంది. ఇండ్లు లేని నిరుపేదల కోసం ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఆర్థిక సాయం అందిస్తున్నాం. ఈ పథకం ద్వారా నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేస్తున్నాం. రూ.22,500 కోట్లతో 4లక్షల 50వేల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం. నిజమైన లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేస్తున్నాం. ఎంపిక చేసిన కొంతమందికి తొలి దశలో లక్ష రూపాయలు చెల్లించాం. మే 20 నాటికి 5,364 ఇందిరమ్మ లబ్ధిదారులకు రూ.53కోట్ల 64లక్షలు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమచేశాం. పేదల ఆకలి తీర్చడమే కాదు, వారు ఆత్మగౌరవంతో జీవించేలా సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించాం. సంక్షేమ పథకాల చరిత్రలో సన్నబియ్యం ఒక ట్రెండ్ సెట్టర్. తెలంగాణలో మూడు కోట్ల మంది సన్నబియ్యం పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారు. ఇది విప్లవాత్మక మార్పు. ఖమ్మం జిల్లా సారపాకలో స్వయంగా నేను సన్నబియ్యం లబ్ధిదారుల ఇంట్లో భోజనం చేశా. ఆ రోజు వారి కళ్లలో చూసిన ఆనందం నా గుండెల్లో ఎప్పటికీ నిలిపోతుంది. పెట్టు-బడులకు గమ్యస్థానంగా తెలంగాణను తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళుతోంది. దావోస్, సింగపూర్, జపాన్ లాంటి దేశాల్లో పర్యటించి ఇప్పటి వరకు రూ.3లక్షల కోట్లకు పైగా పెట్టుబడులకు ఒప్పందాలు కుదుర్చుకున్నాం. ఐటీ దిగ్గజాలైన గూగుల్, మైక్రోసాఫ్ట్, హెచ్.సీ.ఎల్, కాగ్నిజెంట్ వంటి పెద్ద పెద్ద కంపెనీలు హైదరాబాద్‌లో తమ సంస్థలను విస్తరిస్తున్నాయి. తెలంగాణ రైజింగ్‌లో ఇదొక తొలి మెట్టు అని వివరించారు. ప్రపంచ దేశాల నగరాలకు ధీటుగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దేందకు ప్రణాళికలు రూపొంది స్తున్నట్లు వెల్లడించారు. మూసీ నదికి పూర్వ వైభవం తెచ్చేందుకు మూసీ పునరుజ్జీవనం ప్రాజెక్టును చేపడుతున్నాం. బాపూఘాట్‌ను అంతర్జాతీయ స్థాయిలో గాంధీ సరోవర్‌గా తీర్చిదిద్దాలని నిర్ణయించాం. అంతర్జాతీయ ప్రమాణాలతో ఫ్యూచర్ సిటీని నిర్మించడానికి ప్రణాళికలు సిద్ధం చేశాం. 30వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయబోతున్నాం. ఏఐ సిటీ-, స్పోర్ట్స్ సిటీ, ఫార్మా సిటీలతో పాటు లైఫ్ సైన్సెస్, హెల్త్ సిటీలను ఏర్పాటు- చేస్తాం. ఇందుకోసం ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీని ఏర్పాటు-చేశాం. రాష్ట్రంలో మౌళిక సదుపాయాల్లో భాగంగా విమానాశ్రయాల సంఖ్యను పెంచుకునేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే వరంగల్ మామునూరు విమానాశ్రయం పునరుద్ధరణకు అన్ని అనుమతులు సాధించాం. హైదరాబాద్ నగర అభివృద్ధి లక్ష్యంగా దాదాపు రూ. 18వేల కోట్లతో రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాం.రీజనల్ రింగ్ రోడ్ నుంచి ఔటర్ రింగ్ రోడ్డు వరకు రేడియల్ రోడ్లు నిర్మించబోతున్నామని అన్నారు. రీజనల్ రైల్‌తో పాటు మెట్రో రైల్ విస్తరణ చేపడుతున్నాం. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా రూ.24వేల కోట్లతో మెట్రో రైలు రెండో దశ విస్తరణ ప్రాజెక్టును చేపడుతున్నాం అని సిఎం వివరించారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీస్ శాఖను మరింత పటిష్టపరిచాం. డ్రగ్స్‌పై ఉక్కు పాదం మోపేందుకు చర్యలు తీసుకున్నాం. ఇండియా జస్టిస్ రిపోర్ట్-2025 ప్రకారం దేశంలోనే తెలంగాణ పోలీస్ నెంబర్‌వన్‌గా నిలిచింది. హైదరాబాద్ నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగానికి దుబాయ్‌లో అంతర్జాతీయ అవార్డు లభించింది. ఇది మనకు ఎంతో గర్వకారణం. దేశ రక్షణ, సమగ్రత విషయంలో రాజకీయాలకు అతీతంగా మద్దతుగా నిలుస్తున్నాం. పహల్గామ్ దాడుల ఘటనలో మన సైన్యానికి, కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ప్రకటించడమే ఇందుకు నిదర్శనం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 'భారత్ సమ్మిట్' కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాం. ఈ కార్యక్రమం ద్వారా హైదరాబాద్‌ను అంతర్జాతీయ వేదికగా మార్చాం. ప్రపంచవ్యాప్తంగా 100కు పైగా దేశాల నుంచి దాదాపు 450 మంది ప్రతినిధులు ఈ సమ్మిట్‌లో పాల్గొన్నారు. మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ అందించిన అలీన విధాన స్ఫూర్తితో ప్రపంచం ఎదుర్కొంటు-న్న అనేక సమస్యలపై సమ్మిట్‌లో చర్చించాం. భారత్ సమ్మిట్ వేదికగా తెలంగాణ రైజింగ్‌ను ప్రపంచం దృష్టికి తీసుకెళ్లాం. ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ప్రపంచ సుందరి పోటీ-లకు ఆతిథ్యం కల్పించాం. తెలంగాణ జరూర్ ఆనా అంటూ వందకు పైగా దేశాల నుంచి 72వ మిస్ వరల్డ్ పోటీ-ల్లో పాల్గొనేందుకు హైదరాబాద్ వచ్చారు. వారంతా తెలంగాణ చారిత్రక కట్టడాలను, టూరిస్ట్ ప్రదేశాలను సందర్శించి తెలంగాణ చారిత్రక వైభవాన్ని ప్రపంచ నలుదిశలా చాటారు. 2047 నాటికి భారతదేశం వందేళ్ల స్వాతంత్ర్య వేడుకలకు సిద్ధమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు, నగరపోలీస్ కమిషనర్ సివి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.